లీలావాహిని








—బాలధన్వి

ప్రకాశకులు

బాలధన్వి నిలయ ప్రచురణ

బాపట్ల

లీలావాహిని



—బాలధన్వి

ప్రకాశకులు

బాలధన్వి నిలయ ప్రచురణ

బాపట్ల

శ్రీ లా వా హి ని

రచయిత :

బా ల ధ న్వి

ప్రకాశకులు :

బాలధన్వి నిలయ ప్రచురణ

బా ప ట్ల

ప్రతులు : 1000
1974 ఏప్రియల్

వెల : 1-50

ముద్రణ
శ్రీ లక్ష్మీప్రెస్, బాపట్ల

ల క్ష్మ ణ య తి
ముముక్షుజన మహాపీఠాధిపతి

శ్రీ కృ ష్ణా శ్ర మ ము
పెదముత్తేవి : కృష్ణా జిల్లా.

శ్రీమాన్ ఉ. వే. బాలధన్విగారికి

ప్రేమపూర్వక నారాయణస్మరణములతో ఆశీర్వదించి...

ప్రియ స్వామినః :

అత్యంతాదరంతో తాము పంపిన 'లీలావాహిని' ఒక్కగుక్కలో చదివాను. తిరిగి తిరిగి చదివాను. చదివానుకాదు. అదే నన్ను చదివించింది.

ఇతఃపూర్వం తమను గొప్ప విద్వాంసులుగా ఎరుగుదును; సంప్రదాయ నిష్ఠానిధిగా ఎరుగుదును; గొప్ప వక్తగా ఎరుగుదును- కాని కవిగా ఎరగను. పై అన్ని లక్షణాలవలె ఇదీ పితార్జితమేనా? స్వార్జితమా? ఎంతో ఆనందం అయింది. కవితాశక్తి అలవడటం ఒక ఎత్తూ, దాన్ని సద్వినియోగం చేసికొనగలగడం ఒక ఎత్తు.

చక్కని వ్యంగ్య మర్యాదతో, స్వామితో తాము చేసిన ఈ చనవు మనవులు స్వామి చిరునవ్వుతో చిత్తగించుతాడు అనటంలో నాకెట్టి సంశయము లేదు.

స్వామి అనుగ్రహంవల్ల తాము ఇతోధిక కవితా సౌభాగ్యంతో వర్ధిల్లుతూ, వినూత్నాలంకారాలతో స్వామిని సేవించగలగాలి అని ఆశిస్తూ, ఆశీర్వదిస్తున్నాను.

భగవద్భాగవతాచార్య చరణధూళి

లక్ష్మణయతి.

శ్రీ శ్రీనివాసాయ నమః

కరుణామృతవర్షిసాదరం, ప్రణతార్తిక్షపణే కృతక్షణమ్ ।
ప్రసరత్వధునా త్వదీక్షణం, మయిశేషాద్రిపతేః కృపానిధేః

శ్రీమదఖండ భూమండల మండనాయమాన శ్రీ వేంకటాచల దివ్యక్షేత్రశిఖర భూషణాయమాన చరణారవిందయుగళుండును, శేషశేషాశన ప్రముఖ నిత్యసూరి పరిషన్నిత్యసంసేవ్యమానుండును, సంసారమరుకాంతార సంచార శ్రాంతచేతన సంతాప నివారణ శీతలాంబుప్రపాస్థానీయుండును, స్వామి పుష్కరిణీతీర విహారణోత్సుక రమావిశిష్టుండును, వాత్సల్యసౌశీల్యాది కల్యాణగుణ మహోదధియునగు శ్రీమన్నారాయణుండు భక్తజన సులభుండై యుండుట సకల శ్రుతిస్మృతీహాసపురాణ ఘంటాపథంబై యొప్పుచుండుట జగద్విదితంబు. భారతావనికి భాగ్యపురాశియోయన నొప్పునట్టి యీ తిరుమల దివ్యక్షేత్రము పరాంకుశ పరకాలాది దివ్యసూరి దివ్యసూక్తి సుకీర్తితంబై నాథయామున యతివరాది పూర్వాచార్య పరిషన్నిత్య సంసేవితంబై, అన్నమాచార్య త్యాగరాజాది భక్తజనగానామృతలహరీ సంస్నాపితంబై, అశేషభూపాలమకుట మాణిక్య నీరాజితంబై, పరమపవిత్రంబై యొప్పుచున్నయది. అట్టి పవిత్రక్షేత్ర మనాదినుండియు భక్త వరేణ్యులగు శ్రీశైలపూర్ణ యతివరేణ్యానంతసూరి ప్రముఖుల చేతను హాత్తిరాంజీ ప్రభృతి విరాగులచేతను భగవత్సేవైక పరాయణతకు కొఱంతరాకుండ సంరక్షింపఁబడినది.

నేడీ సకలాదర్శముగా నుండఁదగిన క్షేత్రరాజము నవనాగరకతా పరిభూతమై భగవదపచార భాగవతాపచారాసహ్యాపచారరూప నానావిధాపచారాశ్రయమగుటఁజూచి సహింపఁజాలక చక్కదిద్దుమని సర్వేశ్వరుని బ్రార్థించుటయే యీ బాలకవి బాలధన్వి యుదాత్తాశయమని తోఁచుచున్నది. కవిత యలఁతి యలఁతి తేటతెలుఁగు పదములతో ధారాశుద్ధిఁ గల్గి యొప్పుచున్నది. పరిబోధాత్మకములగు నిట్టి గ్రంథములకు ఇట్టి లలితశైలియే యొప్పిదమై యొసంగును. సర్వశక్తియగు శ్రీనివాసుని దివ్య సంకల్పమున నీకవి యుదాత్తాశయము ఫలించునని యాశింపవచ్చును. శ్రీమన్నారాయణుఁడీకవికి దీర్ఘాయురారోగ్య భాగ్యములఁ బ్రసాదించి యిట్టి యుత్తమ రచనల మూలమున ప్రజల యజ్ఞానతిమిరమును దొలఁగించి జ్ఞానదృష్టినొసంగు సత్త్వంబు నొసంగుఁగాక యని మంగళాశాసనముఁ జేయుచున్నాడను.

ఇట్లు

సాహిత్యవిద్యాప్రవీణ, భాషాప్రవీణ

కొమాండూరి తిరువేంకటాచార్యులు, పేరాల.

"కలౌ వేంకటనాయకః" అన్నట్లు ఈ సర్వప్రపంచము ఆ దేవుని దివ్య లీలావాహినియందే మునిగి తేలుచున్నది. సదాచార సంపన్నమైన శ్రీ బాలధన్విగారి హృదయాలవాలమందు ప్రభవించిన భక్తిలత కెత్తిన పరిమళ భరిత ప్రసూనమే ఈ చిఱుకబ్బము. ఇందు కావ్యకళాదృష్టికన్నను, యథార్థ కథన ప్రాధాన్యమే యెక్కువ. భక్తపరాధీనుఁడైన

భగవంతునిగూర్చి-ఎప్పుడో మా చేతికిఁ జిక్కునా? పరపరా భూత పరిభావుండవై- అన్నవాక్యము శ్రీ బాలధన్వి వంటి వారికే చెల్లును. ఈ కావ్యవేదనను అందఱు పొందుచో భగవంతునిగూర్చి కొంత విచారింపవలసియుండును. ఆద్యంతము చదివింపగల అనన్య పద్యరచనా శిల్పమున ఆరితేరినవారు శ్రీ బాలధన్విగారనుటకీ కావ్యమే నికషోపలమని నా విశ్వాసము.

ఇట్లు

విద్వజ్జన విధేయుఁడు

నెమ్మాని సీతారామయ్య, ఎం. ఏ.
ఆంధ్రోపన్యాసకులు, ఆర్ట్సుకళాశాల, భావపురి.

ఆధునిక యుగంలో ఆస్తికత్వానికి, అర్చనా విధానానికి జరుగుతున్న అపచారాలను చూసి, ఆ వేదనతో పరితపించిన శ్రీమాన్ బాలధన్విగారి మనస్సులో పెల్లుబికిన వేదనా తరంగిణి ఈ 'లీలావాహిని'. ఈ కావ్యం క్రమం తప్పిన కలికాలంలో కనిపించే పరిణామ ఘట్టాలకు దర్పణం, సత్ప్రవర్తనను ఆశించే కవిహృదయం. స్వామికడ చేసుకున్న సమర్పణం. ఏ కొందరైనా ఈ కావ్యంలో 'ఇజాలకు దూరంగా ఉన్న నిజాన్ని' గమనించినప్పుడు, 'చెడకారినదైన యవస్థ' లో ఉన్న సత్యానికి చేయూత నివ్వగలిగినప్పుడు, శ్రీ బాలధన్విగారి ప్రయత్నం ఫలిస్తుంది. చిక్కని భావ సంపద, చక్కని శైలితో సాగిన యీ కావ్యం ఆ ప్రయోజనాన్ని సాధిస్తుందనే ఆశిస్తున్నాను.

ఇట్లు

కె. వి. సత్యనారాయణాచార్యులు
హిందీ విభాగాధ్యక్షులు - ఆర్ట్సుకళాశాల, బాపట్ల.

శ్రీ జి. వి. జ్వాలానరసింహశాస్త్రి, అడ్వకేటు
శ్రీ భగవన్నివాసము, బాపట్ల.

పూర్వాచార పరాయణులన్నను, ప్రాచీన సంప్రదాయములన్నను, ఈనాడు అసహన మేర్పడినది. పాశ్చాత్యుల నాగరికతయొక్క ప్రభావము కావచ్చును. స్వస్థాన వేష భాషాభిమానములు నశించినవి. అటు పాశ్చాత్యులయొక్కయు ఇటు ప్రాచ్యులయొక్కయు సంస్కృతులకు భిన్నమైన సంకీర్ణ వ్యవస్థ రూపుకొన్నది. శాస్త్ర విహితములుకాని కార్య కలాపములు ఆచరణీయములగుచున్నవి. "పరమ పవిత్ర సీమలుగ, భక్తి విరక్తి నిబద్ధ భావ బంధురములుగాగ, ముక్తినిడు త్రోవలుగా నెగడొందు" భగవత్సన్నిధానములకుకూడ నివి ప్రాకినవి.

అన్నవిక్రయము మహాపాపమన్న భావము నశించినది. అర్థకామములకు అధిక ప్రాధాన్యము నిచ్చెడి సమాజములో "భక్తి" "భగవద్దర్శనములు"ను అమ్మకమునకు సిద్ధమైనవి. "నోరు విప్పిన మంత్రమే నుడువలేని బాలిశులు పూజలు సేయగా కాలుపడుట"యూ, "ఆగమములెల్ల లోపమై ఆగమగుచు పూజలన్నియు వ్యర్థమై" పోవుస్థితియు వచ్చినది. పులిహోర, దధ్యోదనములకు బదులు, కాఫీ, బిస్కట్లు, నైవేద్యము పెట్టెడి రోజులు రావచ్చును. ఇట్టి పరిణామము విపరీతముగ కన్పడి, సనాతన సంప్రదాయజ్ఞులైన నైష్ఠికులు

ఖేదము పొందుట సహజము. సుకుమార మనస్సులుగల ఆస్తికులు పూజ్యభావము పూజ్యమగుచున్నదని కలత చెందుట కద్దు. అట్టి చిత్తక్షోభముతో ఆస్తిక శిఖామణులైన శ్రీమాన్ 'బాలధన్వి' గారు తిరుమలపై వేంచేసియున్న శ్రీ వేంకటరమణునికి, తన హృదయ వేదనలను నివేదించుకొన్నారు. అది కవితా స్రవంతిగా జాలువాఱినది.

ఇది శ్రీ స్వామివారి లీలావాహిని! అనంతమైన కాలములో అనంతములైన మానవాళియొక్క వివిధ ప్రవృత్తులను ప్రపత్తిగా స్వీకరింపగల శక్తి ఆయనకున్నది. ఆయన లీలలు అన్యులకు గ్రాహ్యములుకావు.

శ్రీమాన్ బాలధన్విగారు సంస్కృతాంధ్ర సాహిత్యములందు విశేష పరిశ్రమ సల్పిన విద్వత్కవిశేఖరులు! వారి సూక్ష్మశబ్ద పరిజ్ఞానము అపారము. వారి కవిత సహృదయ హృదయాహ్లాదముగూర్చు రమ్యమైన సంవిధానముకలది. పామరులకు సైతము అర్థమగురీతిలో చక్కని తెలుగు పలుకుబడులతో వెలుగొందు సలక్షణమైన భాష వారి సొత్తు. పరమార్థ పరాఙ్ముఖమై పోవుచున్న ప్రజానీకమునకుకాక, ఆస్తికజనాళికే సందేశాత్మక కావ్యముగా వీరికృతి అలరారునని భావింతును.

దయాఽమృత తరంగిణ్యాస్తరంగైరివ శీతలైః
అపాంగైః సించతే విశ్వం వేంకటేశాయ మంగళమ్॥

కృతజ్ఞత

శ్రీపతినిగొలిచెడి ముఖ్యశిష్యులగుచు
న్యాయధర్మమ్ములనిశమ్ము నాణ్యమైన
రీతి నభివృద్ధి నందగ బ్రీతినొందు
నైజమున్నట్టి వీరెల్ల నాకు ప్రియులు.

ఎందఱో చదివిరి నాకడ
నందెవరో కొందఱిటుల నాంధ్ర కవిత్వ
మ్మందభినివిష్టులై నా
యందుం గురు భావముంచుటన్నది ఘనమే.

చదువు మానిన యా మఱుక్షణమునందె
పలుకరింపనె యభిమాన పడెడి చట్టు
లెల్లెడలఁ గానుపించెడు నిప్పు డిటుల
గౌరవమ్ముంచు టాశ్చర్య కరముగాదె!

సాహితీసౌరభమ్ముల చవులఁదవిలి
నాటిగురుభావ మెదలలో నడచు కతన
గ్రంథ ముద్రణ 'కవ్వారి' గాగఁ దాము
నర్థ మొసఁగిరి చరితార్థులైనవారు.

నాదు వాక్కుకు నర్థ మీ నాటఁ గూర్చి
నాకు వాదోడుఁ జేదోడు నడపి నట్టి
యస్మ దభిమానపాత్రుల కనవరతము
శుభ పరంపర లొనఁగూడి సాగియుఁగాక.

ఒక మనవి

అది ఒకనాటి చిన్ని సంఘటన. తలఁపు పదముల నలపై విన్నవించుకొను చనవు నిప్పించిన సుఘటన. అఘటిత ఘటనా సమర్థు నర్థింపనుబలాట పడితిని. సంశయములఁ దెల్పి కొంటిని. మహాకావ్య చికీర్షచేతఁగాదు. ఆప్తులు, మిత్రులునా కర్ణించి ముద్రింతమనిరి. పూనిరి. ఇదంతయును ఆ స్వామి లీలయే. "లీలావాహిని కరుణావాహిని"కి దారితీయదా! అని నాయాస. అగుచో ధన్యధన్యుఁడనే.

ఎంత జాగరూకతతోఁ బరిశీలించినను ప్రమాదముగాఁ గొన్ని స్ఖాలిత్యములు పడక తప్పలేదు. పాఠకులు పట్టికలో వానిని సరిచూచి పఠింపఁ ప్రార్థితులు.

ముద్రణకు సాయమొనరించిన యుదారులకును, ముద్రణమున కడుంగడు శ్రద్ధవహించిన శ్రీ లక్ష్మీ ప్రెస్ అధిపతులకును అందుఁబని జేయువారికి నెంతయో కృతజ్ఞుఁడను. మంగళాశాసనాభిప్రాయముల నందఁజేసిన రసిక సుహృన్మణుల కెంతయో ఋణపడియున్నాను. భావార్థ పూర్ణత్వ అర్థాధమర్ణత్వములతో నీ అధమర్ణత్వమును దోడై ఋణత్రయ సహితుని జేయుట నాకు వాంఛితమే యగుఁగాక.

— బాలధన్వి

ఒక మనవి

అది ఒకనాటి చిన్ని సంఘటన. తలఁపు పదముల నలపై విన్నవించుకొను చనవు నిప్పించిన సుఘటన. అఘటిత ఘటనా సమర్థు నర్థింపనుబలాట పడితిని. సంశయములఁదెల్పి కొంటిని. మహాకావ్య చికీర్ష చేతఁగాదు. ఆప్తులు, మిత్రులునా కర్ణించి ముద్రింతమనిరి. పూనిరి. ఇదంతయును ఆ స్వామి లీలయే. "లీలావాహిని కరుణావాహిని"కి దారితీయదా! అని నాయాస. అగుచో ధన్యధన్యుఁడనే.

ఎంత జాగరూకతతోఁ బరికీలించినను ప్రమాదముగాఁ గొన్ని స్ఖాలిత్యములు పడక తప్పలేదు. పాఠకులు పట్టికలో వానిని సరిచూచి పఠింపఁ బ్రార్థితులు.

ముద్రణకు సాయమొనరించిన యుదారులకును, ముద్రణమున కడుంగడు శ్రద్ధవహించిన శ్రీ లక్ష్మీ ప్రెస్ అధిపతులకును అందుఁబని జేయువారికి నెంతయో కృతజ్ఞుఁడను. మంగళాశాసనాభిప్రాయముల నందఁజేసిన రసిక సుహృన్మణుల కెంతయో ఋణపడియున్నాను. భావాథ వార్ణత్వ అర్థా ధమర్ణత్వములతో నీ అధమర్ణత్వమును దోడై ఋణత్రయ సహితుని జేయుట నాకు వాంఛితమే యగుఁగాక.

— బాలధన్వి

శ్రీః

శ్రీమతే వేంకటేశాయనమః

మంగళాభ్యర్థనము

1

శ్రీకిన్ భూమికి వల్లభుండునగు సర్వేశుండు నారాయణుం
డా కల్యాణ గుణాబ్ధి యచ్యుతుఁడు దివ్యక్షేత్రవాసప్రియుం
డై కల్యాణ పరంపరల్ గురిసి విద్యాశీల సంపద్యశః
ప్రాశస్త్యమ్ములఁగూర్చి నిల్చుత జనస్వాంతమ్ములం దెప్పుడున్.

2

వేత్రకరుఁడు గురువంశ
స్తోత్రమునన్నెగడి విఘ్నశోషకుఁడగు మా
సూత్రవతీప్రియుఁడు జగ
న్మిత్రుఁడు సేనేశుఁడొసఁగు మృదుతరఫణితుల్.

3

దివ్యసూరులు తమసూక్తి దీధితులను
నలుదెసల మించి పఱపించి నలిననాభ
భక్తివై దేశికధ్వాంత భంజకముగు
సత్త్వ మొసగూర్చుదురుగాత జగతియందు.

శ్రీః

శ్రీమతే వేంకటేశాయనమః

మంగళాభ్యర్థనము

1

శ్రీకిన్ భూమికి వల్లభుండునగు సర్వేశుండు నారాయణుం
డా కల్యాణ గుణాబ్ధి యచ్యుతుఁడు దివ్యక్షేత్రవాసప్రియుం
డై కల్యాణ పరంపరల్ గురిసి విద్యాశీల సంపద్యశః
ప్రాకామ్యమ్ములఁ గూర్చి నిల్పుత జనస్వాంతమ్ములం దెప్పుడున్.

2

వేత్రకరుఁడు గురువంశ
స్తోత్రమున న్నెగడి విఘ్నశోషకుఁడగు మా
సూత్రవతీప్రియుఁడు జగ
న్మిత్రుఁడు సేనేశుఁ డొసఁగు మృదుతరఫణితుల్.

3

దివ్యసూరులు తమసూక్తి దీధితులను
నలుదెసల మించి పఱపించి నలిననాభ
భక్తిపై దేశికధ్వాంత భంజకమగు
సత్త్వ మొనగూర్చుదురుగాత జగతియందు.

4

ప్రాచేతస పారాశ
ర్యాచార్యవరోక్తకవిత యవ్యాహతయై
నీచత్వ మడచి జగమును
గాచుత ధర్మాభివృద్ధికరమగు సరణిన్.

5

నన్నయ తిక్కన యెఱ్ఱన
చిన్నయ మొదలైన కవుల చెన్నగు కవితా
సన్నిధి అధునాతనులకు
పెన్నిధియగు లీల మొసఁగి పేర్చుత సతమున్.

6

ఉభయవేదాంతవిదులలో నుత్తముండు
జనకుఁడును మంత్రిమంత్రార్థ సంప్రదాయ
బుద్ధినొసఁగిన యాచార్యపురుషుఁ డెపుడు
మంగళాశాసనముఁ జేసి మనుచుఁగాత.

7

ఎల్లవిద్యాప్రదాతల యిచ్చలెల్ల
లోకకల్యాణకరశీల లోలుపములు
గాగ నెగడొంది నిఖిలరక్షణము సేయు
నైహికాముష్మికోన్నతులమరు జగతి.

4

ప్రాచేతస పారాశ
ర్యాచార్యవరోక్తకవిత యవ్యాహతయై
నీచత్వ మడచి జగమును
గాచుత ధర్మాభివృద్ధికరమగు సరణిన్.

5

నన్నయ తిక్కన యెఱ్ఱన
చిన్నయ మొదలైన కవుల చెన్నగు కవితా
సన్నిధి అధునాతనులకు
పెన్నిధియగు శీల మొసఁగి పేర్చుత సతమున్.

6

ఉభయవేదాంతవిదులలో నుత్తముండు
జనకుఁడును మంత్రిమంత్రార్థ సంప్రదాయ
బుద్ధినొసఁగిన యాచార్యపురుషుఁ డెపుడు
మంగళాశాసనముఁ జేసి మనుచుఁగాత.

7

ఎల్లవిద్యాప్రదాతల యిచ్చలెల్ల
లోకకల్యాణకరశీల లోలుపములు
గాగ నెగడొంది నిఖిలరక్షణము సేయు
నైహికాముష్మికోన్నతులమరు జగతి.

వాహినీప్రసార నిదానము

1

శ్రీ లక్ష్మీనారాయణ
పాలిత సాహస్రకుండ భరిత క్రతు సే
వాలాభము తిరుమలపై
నోలిన్ లభియించి యింట నుండిన పిదపన్.

2

ఒకనాఁ డేకాంతమున
న్నకలుష చిత్తుండనగుచు నాలోచన నిం
చుక వర్తిల్లినయెడ మా
మక చేతము వేంకటాద్రిమహిమన్ దలఁచెన్.

3

తలఁచుటయెగాదు స్వామిసందర్శనమ్ము
మానసమ్మును ధన్యమై మనుప నంత
నేటి యనుభవరీతుల నెమరు వేయు
బుద్ధివొడమెను స్వామిసంబుద్ధిఁ జేసె.

4

కలియుగమందు దైవముగఁ గన్నులఁగట్టెడు దివ్యమూర్తియై
చెలఁగిన వేంకటాద్రిపతి చేరి వసించి వెలుంగు కొండయే
మలినమడంచి భక్తిరసమాధురిఁగూర్చి తరింపఁజేయు వి
ష్ఫలముగ నన్యముల్ దలఁచి వందురు మాధుఁడొకండు గల్గునే.

5

వేడఁదలఁచిన సతసినే వేడవలయు
నీయఁదలఁచిన నాతఁడే యీయవలయుఁ
బాడనేర్చిన సతసినే పాడవలయు
విడువరానట్టి బంధుత్వవిధము మనకు.

6

విన్నవింపఁగఁబూనిన విషయములను
జంకులేనట్టి మనసుతో స్వామిఁ బిలచి
విన్నవించిన సరిదిద్దు పెద్దగాన
మండలించును సత్త్వ సంభాషణముల.

7

మంచియుఁజెడుగుగఁ దోఁచఁగ
వంచించును ప్రకృతిగాని వాస్తవమెదియో
పంచాయుధధరు నడిగిన
నంచితమతి నొసఁగడొకో? ఆర్తులమైనన్.

8

భాగవతాపరాధమని, పంకజనాభుని కాగ్రిహా, మ్నటం
చాగి వచింపనోడి సరియైనపథమ్ము నెఱుంగకుండినన్
సాగదు జీవితాటవిని చక్కని బాట యొకండు గావునన్
స్వాగతమిచ్చి పిల్చి విభుసన్నిధి నంతయు విన్నవించెదన్.

9

అనితలఁచి యుత్సుకత్వము
మనమునఁ దోడ్తోట, "స్వామిమాటాడునె నా"
కనియెడి సందియమందక
చనవున శ్రీ వేంకటేశ! స్వామీ! యనినన్.

10

స్వత్వమున నున్న నెయ్యంపు సరణిఁ దలఁచి
వేంకటాచలపతి లచ్చి వెడదయెదను
దనర మోహనమూర్తియై దాన వచ్చి
యంతరంగాసనాసీనుఁడయ్యె నపుడె.

11

అసురభావమ్ము గలవారి కందరాని
యేకభక్తుల కోడిలోని యిష్టవస్తు
వాలకింపఁగ సిద్ధమై యనుమతింప
వాచ్యమో యవాచ్యమ్మొ నేఁ బలికినాఁడ.

12

ఎవ్వరేమన్న నేనేమి యెగ్గు పల్క
లేదుగా? "మంచిమతిఁ గూర్చి లీలఁదోఁచి
స్వామి! నీఉత్సుకత్వముఁ జాటుకొనిన
మనకు మేల"ని నుడివితి మర్మమేల

13

సజ్జనులను ధన్యాత్ముల
మజ్జగముల దిద్దితీర్చు పూతవ్రతులన్
సెజ్జపయిఁ గూరుచుండఁగ
పజ్జనె సేవించి వారి పలుకుల వినుదున్.

14

కాలగతిలోన నిప్పటి క్షణములందు
కనుల కగుపడు పరిణామ ఘట్టములను
స్వామికడ విన్నవించుటే సారమైన
గ్రంథభావమ్ము, సత్త్వ రత్నమె ఫలము.

15

"లీలావాహిని" పేరట
నీలోకమునందుఁ జెలఁగు నీశ్వరులీలా
పాలిని సాత్త్వికభావము
శీలమ్మును బెనుపవేడి చెప్పితిఁదప్పా!

16

భగవల్లీలకుఁ బాత్రుల
మగుచో జన్మాదిశతము నావలఁద్రోయన్
దగుదుమె భగవత్కృపఁ జే
రఁగఁ బునరావృత్తి రహిత రాజ్యమె దొఱకున్.

శిలావాహిని

1

సిరికిని సిరియౌ వేంకట
గిరివరవాసా! ముకుంద! కేశవ! శౌరీ!
పరమోభయ వేదస్తుత!
శరణాగత శరణ చరణ! సర్వేశ! హరీ!

సౌలభ్యము 2

తిరుమలసామి! నీదయిన తేజము మెట్టని యంగుళమ్ము లే
దరయఁగ నెక్కడేని, గుడియందును మేడలయందు పాకలో
సొరుగునఁ జేతివ్రేలిపయి సొంపగు "పన్నువ" వ్రాతబల్లపై
వరున కొసంగు చిత్తరువుపై, తుద కిచ్చటఁగూడఁ దోఁచెడిన్.

3

'ఏమయ్యా!' యని పిల్చుచే తడవుగా నేవాహనమ్మేనియున్
సామాన్యైనను సేకరించికొన నుత్సాహమ్ముతో మామగా
రామోదమ్మునఁ బిల్వఁబంచె నని దంటై వచ్చు జామాతగా
నీమాహాత్మ్యముఁ జూపవత్తు వెటకేనిన్ వేంకటాద్రిప్రభూ!

లీలావాహిని

1

సిరికిని సిరియగా వేంకట
గిరివరవాసా ! ముకుంద ! కేశవ ! శౌరీ !
పరమోభయ వేద స్తుత !
శరణాగత శరణ చరణ ! సర్వేశ ! హరీ !

సౌలభ్యము 2

తిరుమలసామి ! నీదయిన తేజము మెట్టని యంగుళమ్ము లే
దరయఁగ నెక్కడేని, గుడియందును మేడలయందు పాకలో
సొరుగునఁ జేతివ్రేలిపయి సొంపగు "పర్సున" వ్రాతబల్లపై
వరున కొసంగు చిత్తరువుపై, తుద కిచ్చటఁగూడఁ దోఁచెడిన్.

3

'ఏమయ్యా !' యని పిల్చుచే తడవుగా నేవాహనమ్మేనియున్
సామాన్యైనను సేకరించికొన కుత్సాహమ్ముతో మామగా
రామోదమ్మునఁ బిల్వఁబంచె నని డంబైవచ్చు జామాతగా
నీమాహాత్మ్యముఁ జూపవత్తు వెట కేనిన్ వేంకటాద్రిప్రభూ !

సాశీల్యము

4

మును పెన్నండును గానరాని విభుతాభూర్యంశ మేమాయెనో?
సినిమాకెక్కితి, వన్నిపత్రికలలో, చేవ్రాలులలో, జేబులో
నను, నీవే కనుపించుచుంటి విది సన్మానమ్మొ! నేడెల్లరున్
మననమ్ముం బొనరించు సోషలిజమున్ మర్యాదఁ బాటించుటో!

5

నడుపన్ లేమని బస్సులన్ నడిపి తానై యాజమాన్యమ్ములన్
బడయంగల్గితి వింక నిద్దురకు నీవై చేటుఁగొన్నాడ, వి
బ్బడియయ్యెన్ పని, పాటుకోర్చి సిరి సంపాదించుచున్నాడ, వి
ప్పుడు మా బోంట్లు మదింగనంబడరు, పోపొమ్మంచుఁద్రోయింతు, వె
ప్పుడొ మా చేతికిఁజిక్కవా? పరపరాభూతప్రభావుండవై.

6

రాజ్యములన్ని పోయినవి, రాజులు తేజముఁదక్కి భిక్షు సా
మ్రాజ్యము నేలుచుండి, ఇఁక రాజసమంతయు నీదు మోమునన్
రాజ్యము నేలుచున్నదదె, రాజకిరీటు, మనర్ఘ భూషలున్
భోజ్యపదార్థముల్, నిఖిలపూజ్యత, సర్వపతిత్వసాక్ష్యముల్.

7

కోరఁగరాని మమ్ము పలుగోరెడివారల నొక్కగాటనే
చేరిచి చూచుచుండుటిది సేమమె? నీకును నీదుపత్నికిన్
భారతమంచు భాగవతభావ్యములంచొంక భారముంచి వి
ద్యారతిఁగూర్చి ఛాందసులటం చెకసక్కెములాడఁజూచెదో.

8

సరదాకో రెడివారి రాఁబిలిచి విశ్వాసమ్ముతో కొండపైఁ
బరిపోషింతువు, లాటరీధనములో భాగమ్ముఁ జేకొందు, వా
దర మొక్కించుక గల్గు దొంగలకు మిత్రమ్మౌచు సొమ్మిత్తు వీ
శ్వరకృత్య మ్మిటు కాలదోషమునఁ బ్రిస్తానమ్ముగా మారెనో!

9

సంపాదింతువు వడ్డిబేరమున లక్షల్ కోట్లు, నీ చేరువన్
సంపాదింపఁగఁ జేరినట్టి జను అర్చల్ సేసి లంచమ్ము లం
దింపన్ కోట్లకు మించినా రకట, నీ దివ్యాజ్ఞ మాపైని వ
ర్తింపం జూతువుగాని, వారియెడ బాధింపంగఁజే యాడదో!

10

వేంకటేశ్వర విశ్వ విద్యాలయమ్మును
    పెద్ద సంస్థకు డబ్బు పెట్టవలయు;
వేదశాస్త్రాభివృద్ధికై నెలకొన్న
    పాఠశాలల కీయవలయు ధనము;
శిల్పవిద్యకు వాద్య శిక్షణ కేర్పడ్డ
    బడుల కర్థము నీయవలయు గొంత;
తైర్థికసౌకర్య ధర్మశాలలు, గట్టఁ
    బట్టుగా వెచ్చింపవలయు నెంతొ;
కొలువుకాండ్రకు గీములఁ గూర్పవలయు
పేదదేవాలయమ్ముల బెడదఁ దీర్ప
పెట్టుబడి నిచ్చి యప్పులఁ బెట్టవలయు
నేమి సంసారమో నీది యెఱుఁగనయ్య!

11

భద్రిగిరిపైన శ్రీశైలభాగమందు
కోరవలెఁగాని యెన్నియో గుడులయందు
సత్రశాలల నిర్మించి సాకుచుంటి
"వార్షసంస్కృతి సదము"ని స్నభినుతింప.

12

కల్యాణ వేంకటేశ్వర!
కల్యాణ పరంపరా తికమనీయములౌ
కల్యాణ మండపమ్ముల
కల్యాణమ్ములఁగట్టి యొసఁగు ఘనుఁడవు తండ్రీ!

13

తెలియఁగవత్తు వెండఱికో దివ్య సుధామయ విగ్రహమ్ముతో
పలుకఁగ వత్తు వెండఱికో భావములన్, కలలందుఁదోచుచున్
నిలువఁగ వత్తు వెచ్చటనో నిల్కడకున్ దగనట్టి చోటులన్
చిలిపితనమ్మొ? వత్సలతచేతనో? నా కెఱుఁగంగఁ జెప్పుమా.

14

మనుజ సంచారమే లేని మారుమూల
ప్రాతకాలపు టమ్మ నీ వకుళమాల
యేమి తినఁబెట్టెనో లేదో యెఱుఁగ నిపుడు
కఱవు దీఱఁగ నీకబ్బె కలిమితిండి.

15

నిను నేడాదిగ మందవారములలో నీమమ్ముతోఁ బూజ సే
సిన భృత్యుల్ పులిహోర పానకములన్ జేయించి మున్నుంప నె
వ్వని చేతమ్ము భవత్ప్రసాదమహిమన్ వైశిష్ట్య మూహింపకుం
డును? ప్రత్యక్షనిదర్శన మ్మిదియె చాటున్ మాట లింకేటికిన్.

11

భద్రిగిరిపైన శ్రీశైలభాగమందు
కోరవలెఁగాని యెన్నియో గుడులయందు
సత్త్రశాలల నిర్మించి సాకుచుంటి
"వార్షసంస్కృతి సదము"ని న్నభినుతింప.

12

కల్యాణ వేంకటేశ్వర!
కల్యాణ పరంపరాతికమనీయములా
కల్యాణ మండపమ్ముల
కల్యోక్తులఁగట్టి యొసఁగు ఘనుఁడవు తండ్రీ!

13

తెలియఁగవత్తు వెండఱికో దివ్య సుధామయ విగ్రహమ్ముతో
పలుకఁగ వత్తు వెండఱికో భావములన్, కలలందుఁదోచుచున్
నిలువఁగ వత్తు వెచ్చటనో నిల్కడకున్ దగనట్టి చోటులన్
చిలిపితనమ్మొ? వత్సలతచేతనో? నా కెఱుఁగంగఁ జెప్పుమా.

14

మనుజ సంచారమే లేని మారుమూల
ప్రాతకాలపు టమ్మ నీ వకుళమాల
యేమి తినఁబెట్టెనో లేదో యెఱుఁగ నిపుడు
కఱవు దీఱఁగ నీకబ్బె కలిమితిండి.

15

నిను నేడాదిగ మందవారములలో నీమమ్ముతోఁ బూజ సే
సిన భృత్యుల్ పులిహోర పానకములన్ జేయించి మున్నుంప నె
వ్వాని చేతమ్ము భవత్ప్రసాదమహిమన్ వైశిష్ట్య మూహింప కుం
డును? ప్రత్యక్షనిదర్శన మ్మిదియె చాటున్ మాట లింకేటికిన్.

16

ఒకయూరన్ బలుచోట్ల నీ ప్రతిమలం దూరేగు చున్నాడ వం
తకు నిల్పోపక యేటి కొక్కపరి చందా వేసి వేయించి తా
వక కల్యాణ మహమ్ము లందుదువు, విశ్వశ్రేయముల్ గూర్పవే
లోకమార్గమ్ము లభింపదో? ప్రతిదిన మ్ముద్వాహమే కార్యమో?

స్వా మి త్వ ము 17

ముడుపుల్ మొక్కు లటంచు నీకడకు రాఁ బూర్ణమ్ముగా బోడులై
మడుగన్ జేయుదు విద్ది నీవు విభుఁడన్ మర్యాదఁ జాటింప నొ
ప్పెడు సత్కార్య మటంచుఁదోఁచెడిని, గాంభీర్యమ్ము నీసొమ్ము, నీ
కడ దాస్యమ్మున సేవఁజేయుటయె మా కర్తవ్య మేనాటికిన్.

18

ఈ లీలల్ ప్రచరించు నీవెపుడో సర్వేశుండ వం చెన్నినా
మా లోకించెద వెవ్వరే మనసులం దర్థించి రెద్దాని నం
చేలా? మాటల సేతలం దొకటిగా నేమాత్రమున్ లేక యే
యాలాపించెదు భక్తులం బిలచి సద్వ్యాఖ్యాన మిప్పింపవో?

19

కులికినఁ జాలదయ్య, మది కోరికలన్ సఫలమ్ము నర్పఁగా
వలయును, నీదు భక్తులిలఁ బాలకులై మసలంగఁ జూడఁగా
వలయును, గానిచోఁ బరువు బండలపాలయి వీధికెక్కు నా
వలఁ బలునోళ్ల నానుదువు బందుగు నోటన యింత సెప్పితిన్.

20

కనులకే గానరానట్టి ఘనుఁడవీవు
సకలమనుజులు దర్శింప ననువు గాఁగ
నేడు కొండలపై నివాసేచ్ఛ నుండి
నీదు సౌలభ్య గుణమును సల్పికొంటి.

21

ఉభయ విభూతి యోగ, పురుషోత్తమ భావ, రమాసఖత్వ సౌ
రభమున వెల్గు నిన్ను నపరాధ సహస్ర నిధానమైన నే
నభయము వేడ నర్హుఁడనె యంచెద సందియమందు వారితో
శుభకరమౌ సుశీలమునఁ జొక్కి చరింతువు పేర్మ్యపద్ధతిన్.

22

విముఖులైనను చేతనుల్ విడువకుండ
వీరు నాసొమ్మటంచుఁ దా వెదకి వెదకి
సత్తఁగలిగించి సత్పథాసక్తిఁగూర్చు
వయ్యొ! స్వామిత్వ గుణమున కవధియున్నె?

వాత్సల్యము

23

దూడయొడలిని మాయఁ దాఁ దొలఁగ నాకి
దాని,దోసమ్ము భోగ్యమై తనివిఁదీర్ప
పాలఁ గుడిపెడు గోమాత పగిది నుండు
వదియె వాత్సల్య గుణమని యనఁగ విందు.

24

నీదు వాత్సల్యగుణమె యయా నేటి వారి
దోషశతముల భక్షింపఁ దొడఁగవలయు
లేనిచో ముందువెనుకల లెక్కసేయ
కెపుడు చేసెదు నఘముల కేది, గతియొ?

25

చెప్ప నపచారమగునని చెప్పుచున్న
నీదు లీల లటంచును నెమ్మినున్నఁ
బున్నెమగు నొకొ దోసమ్మొ; పున్నెమనఁగ
నీకుఁ బ్రియమైనదే యగు నిక్కముగ.

26

శాస్త్రచయ మెల్ల నీ వచస్సరణి గాన
నదియె నీకుఁ బ్రియమ్మగు నట్టిదగుటఁ
ద్వన్ముఖోల్లాస మాశింపఁదలఁచు వారు
తద్విధమ్మున నడచుటే ధర్మము గద.

సర్వదర్శనము 27

గడచిన కొన్ని నాళ్ళచట కౌతుకినై వసియించి నీకడన్
గడపితి సేవఁజేయుచును కాంచితి నీముఖ పద్మమెట్టులో
నడుగిడి నీ పదద్వయము నారయులోననె ముందుఁ ద్రోయఁగా
జడిసి గ్రహించి తీర్థమును సాగితి ముందుకు తత్తఱించుచున్

28

దవ్వున నుండి వచ్చి నిను దాపున నించుక నిల్చి చూడ లే
దవ్వ, తటాలునన్ బుజము నద్దిరపాటున తట్టి నెట్టఁగా
నవ్వల కేగినాడ, పరువన్నది పోయె కదా భవత్పదాంబుజం
బివ్విధిఁజూడ వచ్చితిని యేమి తలంచిన నిప్పుడేమగున్.

29

ఒక్కటిమాత్రమే యడుగ నుంటిని, కోపము రాదుగా నినున్
జక్కఁగఁ జూడ వేకువ స్నాతుఁడవై ధవళోర్ధ్వపుండ్రముల్
చిక్కనఁబెట్టి శుభ్రతర చేలములన్ ధరియించియున్న న
న్నొక్కటి ప్రాచి వేషమున నచ్చటి బంటిటు వేసరించెనే?

30

నీ గర్భాలయ సీమముం దడుగిడన్ నీమమ్ము మా బోంట్ల కే
నా? గర్వాదు భటుండు స్నానమును పుణ్డ్రమ్మేమియున్ లేక చో
క్కా గంబూర విడెమ్ము లత్తరువ్వులుం గైసేసి యేతెంచి గ
ర్భాగారాంతము నందు నిల్వదగునా? ఆలింపుమీ మా మొఱల్.

31

సర్వదర్శన పంక్తిలో జఱిగి జఱిగి
చేరి బంగారు వాకిలి చెంతనున్న
ద్వారపాలుర యనుమతిం బడయు కంటె
నిట్టి గెంటసముల వినుటెంతొకడిది.

32

వృద్ధుఁడైనను వరుసలో వెడలవలయు
నాయమే గాని త్రోసిన నడువఁగలఁడె?
మూఁడుకాళ్ళుల ముదుసలి ముందు పడిన
లేవ నెత్తెడు దిక్కైన లేదు సూడ.

33

చంటిబిడ్డల తల్లులు, సాధు జనులు
వృద్ధులును, కుంటివాండ్రును పెద్దకాల
మొక్క వరుసను నిల్చి యెట్లుండఁగలరు?
వారి కంచును సౌకర్యపథమె లేదు.

34

ఏమి కాఠిన్యమో గాని యెఱుఁగ నెప్పుడు
చప్పటించుచుఁ బొమ్మన్న సన్న తప్ప
నాదరముఁ జూపుఁ బలుకుల నాడు తీరె
మృగ్య మయ్యె, నికేమందు, మేలు! భళిర!

35

మొగమును జూడఁగానె కడు మోహనుఁడో గుణవంతుఁడో బుధుం
డగు మహనీయుఁడో సమయ మారయు దోపిడికాఁడొ దోసియో
సగ మెఱుఁగంగ వచ్చుఁ గద చాయ నెఱుంగుచు మాటలాడినన్
తగవుకుఁ దక్కు వౌనె? మది దాపక, యించుక నాకుఁ జెప్పుమా!

36

ఎండలో వచ్చుచుండు రెటు లేర్పడఁ జెప్పఁగ యుండు కొంద అ
న్నం దగుఁగాని సాధువుల నైజ మెఱుంగుట దుర్గ్రహమైనచో
నందఱు దొంగలే యచట నాదర మందుచు నీవు సత్తకే
సందియ మందఁజేయుదురు, సాగవు నీవిభవమ్ము లాపయిన్.

37

అలనాఁడా కులశేఖరాఖ్య విభుఁడో ఆళ్వారు పాముున్న మ్మ
త్కలశమ్మందొక కేలు సాచి "హరి భక్తశ్రేణిఁ జోరుండె లే
డిలలో నుండిన నాదు కే ల్గఱచుఁగాక్ పాపచ్ఛేదం"చు ని
శ్చలుఁడై సత్యముఁ జాటి నాఁడట! యటుల్ సద్భక్తు లేరీ? యిలన్.

38

గడపగ నుండి నీ యధర కమ్రముఖాబ్జముఁ గన్నులారఁ గాం
చెడి వర మందినట్టి కులశేఖరుఁ డీయెడ నట్టి దోసముల్
దడయక నూచుచో మిగులఁ దాట యటం చిటు నూడనీయ కె
ప్పుడు భవదీయ దర్శనమె భోగ్యముగా నిడి వారిఁ నిల్పితో!

వడ్డిబేరము 39

వడ్డికాసులవాఁడ! యన్ పదము విన్నఁ
బొగడినా రంచుఁ దలఁతువు పుష్టి నంది
వడ్డిబేరమ్ము మిక్కిలి పాప మనుచు
ధర్మశాస్త్రమ్ము వారించు ధర్మ మగునె!

40

కాననే యేమొ వడ్డీపైఁ గాంక్ష పెరిగి
నేటి సర్కారు పొదుపన్న నెపముతోడ
వడ్డిబేరమ్ము, లాటరీ పద్ధతులను
నడపుచున్నది నీవృత్తి న్యాయ మనుచు.

41

కక్కుర్తిపడి డబ్బుకు
చక్కఁగ లోఁబడితివయ్య స్వామీ! నీ పే
రెక్కడ విన్నను వడ్డీ
లెక్కడు, కోటీశుఁ డనుటలే గనుపించున్.

42

ఒకఁ డన్నాడని యీసు వద్దు మనమం దొక్కింత యోచింపు మీ
వొక వృత్తిన్ నెఱపంగ, దానిఁ గని యీ యున్నట్టి సర్కారు సే
యక యెట్లుండు? నదే విధంబుఁ గని యీ యాబాల గోపాల మూ
రక వడ్డీ! యని 'లాటరీ' యని దివా రాత్రిమ్ము లెక్కింపదా?

43

వడ్డీ యిట్లతిముఖ్యమై ప్రబలినన్ వాంఛించు సౌఖ్యమ్ము లీ
యడ్డుల్ దాటుట సున్న పేదలకు సౌఖ్య మ్మన్న పూజ్యమ్ము నీ
కడ్డమ్మౌ నిను నష్టముంచికొని యెట్లైనం బ్రవర్తింతు రీ
దొడ్డల్ చేతను లింక నైనఁ గని సద్బుద్ధుల్ ప్రసాదింపవే.

44

చేబదు లడిగిన రూప్యముఁ
బైఁబడి యాదాయ మెంత వచ్చు నటంచున్
రాఁబడిఁ గోరెడి వారే
లోఁబడి నా రాస క్తిపుడౌ లుబ్ధత్వమునన్.

అన్నవిక్రయము

45

ఆహారమ్మును డబ్బు పుచ్చుకొని యీయన్ రాదు పాపమ్ము టం
చాహారమ్మును విక్రయించు నరు లార్యశ్రేణిలో దూష్యులం
చాహారమ్మును బ్రహ్మమే యనుచు వ్యాఖ్యానించెడిన్ శాస్త్ర మా
హా! హోటలు పూటకూలి గృహముల్ వ్యాపించెనే కొండపై.

46

అవి యట్లుండఁగ నీ ప్రసాద చయ మత్యంతమ్ము రూపాయి, య
ర్ధ, విధానన్ వెల కమ్మఁగా నగునె? శాస్త్రమ్మెల్ల వమ్మయ్యెనో
కో? విచారింపవో? కాలరీతి యని సంకోచించి నాకింతఁ జె
ప్పవో? జిజ్ఞాసుఁడ, దాసుఁడన్ మనవితోఁ బ్రార్థింపఁగా వచ్చితిన్.

47

సేవార్థుల్ బహుసంఖ్యలో వఱలుటన్ జింతించి లాభమ్ము లే
దీ వాకాట యిఁకేల నీ కనుదువా? యేనంత వాదించి నీ
చే వాచాటుఁడ నన్న పేరుఁ గొనగాఁ జేరంగ లే దెవ్వియో
భావమ్మందు జనించు సందియములన్ వాక్రువ్వనే వచ్చితిన్.

48

ఆయతికాండ్రు విత్తముల నప్పటి కప్పుడు పెంచి పెంచి నీ
కాయయినిల్లు, మండపము, లాయిత పెట్టిరి, ఆరగింతకున్
దీయని పప్పు దప్పళము, తేనెలు, దోసెలు లడ్డు లాదిగాఁ
జేయుదు రా ప్రసాదము నె చేయి విదుల్పక పెట్టవచ్చునే!

తిరుమల యాత్ర

49

స్వామిపుష్కరిణినో వారాహమందునో
నీరాడ మలినమ్ము తీరఁగలదు?
పులిహోరయో లేక పొంగలినే గాని
కొంత దోసిటఁ దిన్న క్షుధయుఁ దొలఁగు,
గోగర్భతీర్థమో కోనేటి తీర్థమో
సేవింపఁ దప్పిక చింత దీఱు
నే చెట్టుక్రిందనో యే సాలపంచనో
నిదురింపఁ దలఁగును నిసియుఁ గూడ
తిరుమలకు యాత్ర సులభంబె తెలిసికొనిన
ననెడి మునుపటి ముచ్చట లణఁగిపోయెఁ
జేతఁ గాసున్న తిరుమలఁ జేరవలయు
నన్న ప్రఖ్యాతి వినుచుంటి నయ్య! నేడు.

50

చేతఁ గాసున్న నే శ్రీవారి దర్శన
మొక్కింతయే నబ్బు నొక్క తడవ
చేతఁ గాసున్న నే శ్రీవారి కల్యాణ
మానందముగఁ జూడ ననువుపడును
చేతఁ గాసున్న నే శ్రీవారి తిరుమజ్జ
నంపు సేవ లభించు నమ్మకముగ
చేతఁ గాసున్న నే శ్రీపాదరేణువు
శ్రీపాదతీర్థమ్ముఁ జెందవచ్చుఁ

జేతఁ గాసున్న వరుసలోఁ జేరకుండ
నేర్పుగాఁ బోయి నిన్ను వర్ణింపవచ్చు
డబ్బు డుబ్బుకుఁ గొఱగాని డాంబికుండు
ఊరనే యుండి కేల్మోడ్చి యుండఁ దగును.

51

కాసిచ్చి పిలచిన గరుడవాహన మెక్కి
దర్శన మ్మిత్తు నాదరముఁ జూపి
కాసిచ్చి యడిగిన కలిత రత్నకిరీట
ధారినై నిలతు వుత్సవము మీఱ
కాసిచ్చి పలికిన కపివరోత్తము నెక్కి
సేవింప నిత్తు వాశించినట్లు
కాసిచ్చి యరసినఁ గంఠీరవము నెక్కి
రాజునై చూతు వబ్రమ్ము గ్రమ్మఁ
గాసు నిచ్చిన నీసేవఁ గలుగు తెఱఁగు
లెన్ని యేనియు దర్శింప నిత్తు వీవు
లలితధన మున్న నీదు పూలంగిసేవ
లభ్య మగు పేద కివి యెట్లు లభ్య మగును?

వే ష భా ష లు

52

అభిమానమ్ముల వీడెనా యనుటకే యావంత జోగెత్తుటల్
ప్రభవించెన్ మును పిప్పు డయ్యవి ధనవ్రాతమ్ముఁ జేకూర్పనో
అభయప్రక్రియఁ గొండ కేగుటకొ, తీర్రై కార్యజాతమ్ములో
నభినందింపఁగఁ జేరిపోయినవిగావ? యేమి యీ చిత్రముల్?

53

తొలుమునఁ బూవులన్ ముడువ దోస మటందురు కొండపైన, నం
దలు మును పూవులన్ ముడువ ధైర్యము లేకయె యుండి రిప్పుడీ
యలమల లేమి లేక కుసుమాళి ధరింపఁగఁ జూచుచుంటి మెం
దలనోఁ మదిన్ విధేయతయు తజ్ఞుల మాట లిఁకెందుఁ బోయెనో!

54

స్వామి సేవకు నరిగెడి సమయ మందు
విషయ వాంఛల కనువైన వేళ మేమి
యుండరాదను పెద్దల యూహఁ దెలిసి
చేసినప్పుడె కార్య సంసిద్ధి గలుగు.

55

పూవులఁ బెట్టరా దనుట భోగ్య పదార్థము లెల్లఁ గూడవన్
భావముఁ జెప్పినట్లు యగు భావ్య మెఱింగిన దైవసన్నిధిన్
సేవకు నచ్చుచో విమల చిత్తము వాజ్ఞియమమ్ము భక్తి సం
భావన మన్న నీయవి యుపస్కరముల్ గడు వాంఛనీయముల్.

56

ఉతికిన చీరఁ గట్టి కడు తీవిగ కొప్పు నలంకరించి క
ప్పురవిడె మాత్మకింపయిన భోజనముం బచరించి యేవియో
సరసము లాడుచున్న నెద సామికి మున్నె వసించు నెవ్వఁడో
పురుషుఁడు, గెంటిన న్నవలఁ బోవఁడు, సామి వసించు టెట్లిఁకన్.

57

స్నానము సంధ్యయున్ వదలి నామమొ కుంకుమమో విభూతియో
యానసమందుఁ దాల్పక విహారముగా నొక 'చిన్ని రేడియో
గానము,నాలకించుచు, నెగాదిగఁ జూఁచుచు యావతమ్ము, నిన్
ధ్యాన మొనర్చు వారి కెటు లబ్బు నచంచలభక్తి నీపయిన్?

58

వేసము కేమి? చేతము పవిత్రము గావలె నంద్రు కొంద ఱా
వేసమె గన్పడున్ మొదట వేసము భక్తి నిబద్ధమైన సా
వాసము చేత చేతమును భక్తికి లోఁబడు భక్తియోగ మ
భ్యాస మొనర్పఁ జైదమును భావము వాక్కును జేఁగావలెన్.

59

వేసము లేనిచో వెలితి, వేసము గల్గి మనస్సు లేనిచో
దోసము, చేత ముండియును స్తోత్ర మొనర్పఁగ వాక్కు లేనిచో
దాసత కొక్క లోప మగు, దాన నినున్ భజియించు వార ల
భ్యాసపడన్ వలెన్ త్రికర ణైక్యముతో భజియించు త్రోవపై.

60

జాతీయత్వము సంప్రదాయములు విశ్వాసమ్ము విజ్ఞాన సౌ
భ్రాతృత్వమ్ములు సత్యదీక్ష గురువర్య ప్రీతి దైవాంఘ్రి సే
వా తాత్పర్యము లొక్క లేశ మయినన్ పాటింపఁగా లేని దు
ర్జాతుం డుండియు లేనివాఁడె గద! భారమ్మౌట నీ నేలకున్.

61

సోమరిపోతుగాఁ బెరిగి శూన్యము శూన్యమటంచు వాదులో
దీమముఁ జూపి యన్నిటిని తేకువతోడఁ బరిత్యజించి వి
ద్యామల వర్తనమ్ము గఱవై చెడిపోవు జనుండు భక్తిచే
నీమము చేతఁ గాక మఱి నిక్కముగా నన ముక్తుఁడెట్లగున్?

62

ఏ మాటల కామాటలు
నీమమ్మున బదులు పలుక నేర్చిన యతగాఁ
డేమాత్రము సాధింపడు
తామసమున బంధమందె తద్దయు నిలచున్.

మిథ్యాచారము

63

ఓ నా! వృషాచలాధిపతివై కలికాలములోని దైవమై
దానవ సంపదల్ గలుగు తామస వర్గము గూడ నెప్పుడున్
ధ్యానముఁ జేయఁగా వరము లప్పుడె యిచ్చెడి పేరుఁ గొంటి, వ
య్యా! నిను నొక్కమాట యుప దక్కఱగా నడుగంగ వచ్చితిన్.

64

సమయము చిక్కినప్పుడె విచార మొనర్చి యెఱుంగకున్న నా
సమయము రాదుగా మఱల, సారెకు సారెకు నిన్నుఁ బిల్చి స్వ
ల్పములగు చర్చలన్ గలఁచి బాధితుఁ జేయఁగఁ జాలనయ్య, నీ
క్రమము ననుగ్రహింపుము వికస్వర బుద్ధికి దోహదమ్ముగన్.

65

చేసిన పాపముల్ దలఁచి చిక్కులఁ బెట్టెడు నన్న భీతి నీ
కోసము వచ్చి సొమ్ములను గోరిన మేరకు హుండిలోఁ బడన్
వేసి యథాప్రకారమునఁ బెల్లుగఁ బాపము సేయువాఁడు వి
శ్వాసము నీపయిన్ గలుగు సన్మతి కాడు గదా, వచింపవే!

66

కొబ్బరికాయఁ గొట్టి బహుకోటి యఘంబులు దీఱె నంచుఁ బె
ల్లుబ్బి మఱుక్షణమ్మున నె యూహ గణింపఁగరాని పాప మిం
కిబ్బడిగా నొనర్చి మది సింతయుఁ దాపముఁ జెందకున్న, నె
ట్లబ్బు? భవత్కృపారసము లంతటి తేలికగా లభించునా?

67

తొలఁగెను పాపమం చతఁడె తొందఱతో నెద విశ్వసించెనా?
అల భవ దర్చకుండె యిటు లాడి భయమ్మును దీర్చెనా? తపః
ఫలము వలెన్ సమక్షమున సామియె దర్శన మిచ్చి యా యఘం
బులు దొలఁగించెనో! యెఱిఁగి పొందిన పాపము లెందుఁబోయెడిన్.

మిథ్యాచారము

63

జ్ఞానా! వృషాచలాధిపతివై కలికాలములోని దైవమై
దానవ సంపదల్ గలుగు తామస వర్గము గూడ నెప్పుడున్
ధ్యానముఁ జేయఁగా వరము లప్పుడె యిచ్చెడి పేరుఁ గొంటి, వ
య్యా! నిను నొక్కమాట యిపు డక్కఱగా నడుగంగ వచ్చితిన్.

64

సమయము చిక్కినప్పుడె విచార మొనర్చి యెఱుంగకున్న నా
సమయము రాదుగా మఱల, సారెకు సారెకు నిన్నుఁ బిల్చి స్వ
ల్పములగు చర్చలన్ గలఁచి బాధితుఁ జేయఁగఁ జాలనయ్య, నీ
క్రమము ననుగ్రహింపుము వికస్వర బుద్ధికి దోహదమ్ముగన్.

65

చేసిన పాపముల్ దలఁచి చిక్కులఁ బెట్టెడు నన్న భీతి నీ
కోసము వచ్చి సొమ్ములను గోరిన మేరకు హుండిలోఁ బడన్
వేసి యథాప్రకారమునఁ బెల్లుగఁ బాపము సేయువాఁడు వి
శ్వాసము నీపయిన్ గలుగు సన్మతి కాదు గదా, వచింపవే!

66

కొబ్బరికాయఁ గొట్టి బహుకోటి యఘంబులు దీఱె నంచుఁ బె
ల్లుబ్బి మఱుక్షణమ్ముననె యూహ గణింపఁగరాని పాప మిం
కిబ్బడిగా నొనర్చి మది చింతయుఁ దాపముఁ జెందకున్న, నె
ట్లబ్బు? భవత్కృపారసము లంతటి తేలికగా లభించునా?

67

తొలఁగెను పాపమం చతఁడె తొందఱతో నెద విశ్వసించెనా?
అల భవ దర్చకుండె యిటు లాడి భయమ్మును దీర్చెనా? తపః
ఫలము వలెన్ సమక్షమున స్వామియె దర్శన మిచ్చి యా యఘం
బులు దొలఁగించెనో! యెఱిఁగి పొందిన పాపము లెందుఁబోయెడిన్.

68

పరితాపమ్మును జెంది నీ పదయుగ ప్రాపణ్యముం బొందినన్
నరుఁడే పాపముఁ జేయలేఁ డతనికిన్ సర్వప్రదేశమ్ము లా
హారిమై తోఁచుటఁ జేసి యెందయిన నేకాంతమ్ము లేకుండుటన్
విరమించుం గద! పాపకార్యమును, నీవే సుంత యోజింపుమా.

69

నీ దివ్యస్మరణోపవిష్టుఁడయినన్ నీకంటె నన్యమ్ము నీ
తో దీటైన మఱొక్క వస్తువది యెందున్ లేమి నీపాద ది
వ్యోదంతమ్ముల నాలకించి నిను సంబోధించి బాహ్యమ్ము లం
దేస్పృష్టిన్ ప్రసరింపనీ డెటు లతండింకన్ బాపముల్ సేసెడిన్?

70

పరమాత్మను రక్తుండగు
నరున కపరమాత్మ విరతి నైజముగాఁగన్
పరమాత్మేతర భవకర
దురితమ్ముల నెట్లు సేయు దుర్బలమతియై?

71

మలినమగు వస్త్రమందలి
మలినమ్మది పోన కింక మాసియె యున్నన్
తెలుపుఁదన మ్మెటు గన్పడు
నలలితమగు గంధజలముఁ జల్లినఁగానీ.

72

కలియుగమ్మని యేదియో కలఁతపడను
కార్తయుగధర్మమే నీకు కరుణవలనఁ
గొరలి యుండిన నదియెగా కృతయుగమ్ము;
నేటికైనను ధర్మమ్ము నిలుప వయ్యా.

68

పరితాపమ్మును జెంది నీ పదయుగ పారిపణ్యముం బొందినన్
నరుఁడే పాపముఁ జేయలేఁ డతనికిన్ సర్వప్రదేశమ్ము లా
హారియై తోఁచుటఁ జేసి యెందయిన నేకాంతమ్ము లేకుండుటన్
విరమించుం గద! పాపకార్యమును, నీవే సుంత యోజింపుమా.

69

నీ దివ్యస్మరణోపవిష్టుఁడయినన్ నీకంటె నన్యమ్ము నీ
తో దీటైన మఱొక్క వస్తువది యెందున్ లేమి నీపాద ది
వ్యోదంతమ్ముల నాలకించి నిను సంబోధించి బాహ్యమ్ము లం
దేదృష్టిన్ బ్రసరింపనీ డెటు లతండింకన్ బాపముల్ సేసెడిన్?

70

పరమాత్మను రక్తుండగు
నరున కపరమాత్మ విరతి నైజముగాఁగన్
పరమాత్మేతర భవకర
దురితమ్ముల నెట్లు సేయు దుర్బలమతియై?

71

మలినమగు వస్త్రమందలి
మలినమ్మది పోన కింక మాసియెయున్నన్
తెలుపుఁదన మ్మెటు గన్పడు
సలలితమగు గంధజలముఁ జల్లినఁగానీ.

72

కలియుగ మ్మని యేదియో కలఁతపడను
శాస్త్రయుగధర్మమే నీకు కరుణావలనఁ
గెరలి యుండిన నదియెగా కృతయుగమ్ము;
నేటికైనను ధర్మమ్ము నిలుప వయ్య.

చందా

73

చందా యంచొకఁ డేగుదెంచు నతఁడా సన్మార్గుఁడో? కాడొ? యే
చందంబో యెఱుఁగంగరాదు, మది విశ్వాసమ్ముఁ గల్పింపఁగా
నందమ్మా నొకసంచిఁ జేతఁగొని తోడై శిష్యుఁ డేతేరఁగా
గందమ్మున్ మది నచ్చు పుండ్రమును చక్కం బెట్టి తోతెంచెఁసీన్.

74

"ఒక దేవాలయమందు సత్రమును, వేఱొక్కస్థలి నన్నదా
నక్షితిన్, వేఱొకచోట భక్తజన సన్మానమ్ము, వేఱొక్కచో
నకలంకౌషధశాల నేర్పఱతు మీ రర్పించు చందాలతో
సకలంబున్ నెఱవేర్తు, సాయపడుడ"న్ చందంబుగా వేడెడిన్.

75

తిరిపగొట్టులు పెక్కండ్రు తిరుగు నిట్టి
కాలమందు యథార్థమ్ముఁ గన్గొనంగ
రాదుగా! నీదు పేర నర్థమ్ము లడిగి
తిరిపె మెత్తుట ఘనతగాఁ దేలిపోయె.

76

దైవకార్యమ్ముగా నొక ధర్మ మడుగఁ
గాదు కూడ దటన్నచోఁ గలుష మబ్బుఁ
గాని యాచింప వచ్చిన ఘనుఁ డెవండొ?
తెలియ కొసఁగుట యెట్లగుఁ? దెలియు టెట్లు?

77

మది నెడు నీవిధమ్ముగనె మాటికి మాటికి సంశయింప, నై
నది జరుగంగ నిమ్మనుచు నంతయు నీపయి భార ముంచి న
మ్మదిఁ గడు నచ్చినట్టి యొక మంచి తెఱంగును విశ్వసించి మే
లొదవెడు దాన మీయఁదగు నొక్కనిఁ దిట్టిన లాభ మేమగున్?

78

అధికారుల్ తలకొన్న వంచకుల శిక్షాయత్తులన్ జేయ వ
చ్చు, ధనాశాపరుల న్నదల్చి యెటులో సొమ్మన్న పేరాసయే
యధమ మ్మంచు, దలంపఁజేయ సుకరమ్మా గాని మాబోంట్లకీ
విధమేలా? కలిజృమ్భణమ్ము లిటు లేవేవో పిసాళించెడిన్.

79

"సరియా మార్గమొ అక్రమమ్మొ మనకీ చర్చల్ వృథాయాసమె
వ్వారి కెవ్వారలు రక్షకుల్ నరకమో స్వర్గమ్మొ వైకుంఠమో
సరిగాఁ జూచినవాఁడెవండు? బ్రదుకన్ సాధ్యమ్ము విత్తమ్మె" యన్
వరుసన్ వాదములాడు వారలకె ద్రవ్యమ్మిత్తు నవ్వారిగా.

అతృప్తి

80

వేదవేదాంగాది విదులకుఁ బేరాసఁ
గల్పించి పెడదారి నిల్పినావు;
విశ్వాసమే లేని వెడఁగులఁ బల్వురఁ
గొలువుకాండ్రుగ గద్దెఁ గూర్చినావు;
శాస్త్రమే తెలియని జనుల నాహ్వానించి
యున్నతపదవుల నొసఁగినావు;
దోపిడీకాండ్రను దొరతనమ్మున నుంచి
పాలించు భారమ్ము వదలినావు;
ఏమి నీధైర్యమో నాకు నెఱుఁగరాదు
పరువు మరియాదలకుఁ బాటుపడెడి నీదు
పెద్ద సంసార మిట్టుల వెలితియైన
నిన్ను నమ్మిన మేమెట్లు నిలువఁగలము?

81

ఉద్యోగమ్మను నాసఁ బెంచితివి పేరుద్యోగమే గాని దా
స్యోద్యోగమ్ము శ్వవృత్తి హీన మను నీయున్నట్టి సత్యమ్ము సం
విద్యోగమ్మది లేమిఁజేసి మదిలో వీసమ్ముయోఁ దోపదే!
సద్యోగమ్ము భవత్పదాబ్జయుగ దాస్యమ్మే గదా సూడఁగన్!

82

వ్యవసాయమ్మున వృత్తివిద్యలను విశ్వాసమ్ముఁ బోఁగొట్టి బాం
ధవసంబంధము నేటిలోఁ గలిపి భద్రమ్మైన స్వాతంత్ర్య గౌ
రవభావమ్మున మంటఁబెట్టి పటు గార్హాస్థ్యమ్ము వమ్మైసనన్
భువి నుద్యోగముపేర దాస్యమునసే బుద్ధుల్ ప్రభావించెడిన్.

83

కులవృత్తి యని సెప్పఁ గొఱతగా ననిపించుఁ
జేయఁగూడని పనిఁ జేసినట్లు
సేద్యకాఁడని సెప్ప సిగ్గుగాఁ గనుపించుఁ
జెప్పఁగూడని మాటఁ జెప్పినట్లు
ఇంగ్లీషు రాకున్న నేబరాసిగఁ దోఁచు
నేర్వఁగాఁ దగువాని నేర్వనట్లు
తెలుఁగు నేర్చెద నన్నఁ దేరగా మదిఁ దోఁచుఁ
గూడనివారితోఁ గూడినట్లు
సంస్కృతమ్ము నేర్వఁ జాలితి నని సెప్ప
తలను గొట్టినట్లు తల్లడిల్లు
నేటి వారి తీరు నిఖిలానుకరణమ్ము
సొంత జాతి తీరె శూన్య మయ్యె.

84

పరుల ననుకరించి పరభావముల నేర్చి
పరుల వేసమందె బ్రతుకఁ గోరు
వారి నెట్టు లార్షవంశ సంస్కారమ్ము
లలవరించు బాగ మప్పళించు?

85

కడుపే కైలాసముగా
నడియఁడుగా బ్రతుకు వృత్తి నలరుటకంటెన్
కడు హైన్య మొండు గలదే!
అడియాసలఁ జెడుట తప్ప నవలోకింపన్.

పరార్ధయజనము

86

మానుషజన్మమందు హృది మానక నిన్ భజియించు వంశమం
దేను జనించినాడ; నిను నించుక చేరి నమస్కరించు వి
జ్ఞానముఁ గూర్చినాడ విది సక్కఁగ నున్నదిగాని బంధు సం
తానము లిట్టు లున్నఁగద దాస్యము లడ్ధము లేక చొప్పడున్.

87

ఒకగేహమ్మున నన్నదమ్ములకు నేవో సంఘ సంస్కార మూ
లకమా దేసము గల్గి కొట్టుకొను లీలల్ సూడ దేశాంతరా
ధక సంస్కర్తల కాలవాలమగు నేతత్కాల మందెట్టి కం
టకముల్ దోఁచునా! యేమెఱుంగుదుము? నిష్ఠల్ భక్తియున్ సాగునా?

88

ఒకసిద్ధాంతములోని వారలకె యేవో కొన్ని భావాంతర
పరికరమ్ముల్ జనియింప 'కోర్టు'లను దావా వేసి సాధించుటే
సుకరమ్మౌ తెలుఁగౌట గన్పడెడు నాస్తుల్ పాస్తు లీరీతి సా
త్త్వికతన్ దొంగిల సాయమైన యటు లన్పించున్ విమర్శించినన్.

89

పరమార్థమ్మని పాపభీతి యని విశ్వాసమ్ము లో నుండిపన్
చిరకాలాగత సంప్రదాయమున కేచేతోర్వ్యహం జూడలే
కరికట్టనీ గడు దక్షుండో ఘనుండు విఘ్నాయత్తుండై పన్ శివం
కరమా దైన కృపామహాత్త్వముల నాకాంక్షించు నశ్రాంతమున్.

90

దైవారాధన ముత్తమ మ్మౌటలో యీదైవమ్ము నాచేతనే
సేవల్ సేకొన నిచ్ఛగించె నని పూజింపం బ్రియత్నించుటే
సేవాభాగ్యముఁ గన్న యర్చకునకున్ సేమమ్ముగా నుండు, నా
భావ మ్మొక్క లవమ్ము గన్పడదె, యప్పా! నేటి పూజారిలో.

91

పూజ సేయువాఁడు పూజారి యనఁబడు
పూజ సేసి యొరులు పొగడ నెగడి
పూజ సేయకున్న బూజారి యనఁబడుఁ
బూజ సేయ కొరులు పొడప యనఁగ.

92

వ్యసన మన్నది సజ్జనత్వమునకే త్యాజ్యమ్ము గాఁబట్టి దు
ర్వ్యసనమ్ముల్ దఱిఁ జేరనీక పటు మర్యాదన్ బ్రవర్తించు న
భ్యసన మ్మేర్పడు టెంతో ముఖ్య మిపుడీ యంశమ్ము లోపించె, వె
క్కసమా నర్చకుఁడన్న యోగ్యతను వ్యాఖ్యానింపఁగాఁ బూనినన్.

93

పొగఁ ద్రాగన్వలె కాఫిఁ ద్రాగవలె సంభోగింప నీవేళ యన్
తగవుం దోసి చనన్వలెన్ గుడిని వార్తాపత్రికల్ దీసి చూ
డగఁ బూనన్వలె నశ్యమున్ పిడికిటన్ డబ్బాలఁ బీల్చన్వలెన్
వగలాడిన్ గనుఁగీటి సేరవలె నర్వాచీనులా పూజకుల్.

94

చిఱుతిండిన్ దిని క్షుత్తు దీఱినని నిన్ సేవింపఁగా వచ్చు స
క్తుఁడగా దాస్యమొనర్చు నాపయి నమస్కారమ్ము మంత్రమ్ములున్
చులుకై సాగఁగ నాగమోక్తవిధులన్ జూపించి పూజించు ని
త్యతి నీపూజకుఁ దక్కటా కడుపుకై దైవమ్ము దైవారెడిన్.

95

అర్చకు లోకసంఘమ్మయి
అర్చింపఁగ వలయువాని నడుగన్వలెనా?
అర్చక సంఘమ్మను చోక
చర్చల నియమావళి సభల జరుపన్వలెనా?

96

జీతమడుగంగ సంఘమై సేరవలయుఁ
బ్రతిఘటింపఁగ సంఘమై ప్రబలవలయు
ధర్మమాడెడి తజ్ఞులఁ దఱిమివేయ
సంఘమై నిల్వవలె నేటి సమయమందు.

97

ఆరాధన కేమంత్రమొ
ధారాళముగాఁగ నెఱుఁగ స్తవముల నేర్వన్
పారాయణ మొనరింపఁగ
నౌరా! సంఘంపుఁబలుకె యనవసరమ్మౌ.

98

అష్టోత్తర మననేమో
అష్టాక్షరి మంత్రి మనఁగ నయ్యది యేమో
శిష్టాచార మ్మేమో
స్పష్టముగాఁ దెలిసి చేయ సంఘము వలదా?

94

చిఱుతిండిన్ దిని క్షుత్తు దీఱినన నిన్ సేవింపఁగా వచ్చు న
క్కఱగా దాస్యమొనర్చు నాపయి నమస్కారమ్ము మంత్రమ్ములున్
చుఱుకై సాగఁగ నాగమోక్తవిధులన్ జూపించి పూజించు ని
త్యతి నీపూజకుఁ డక్కటా కడుపుకై దైవమ్ము దైవారెడిన్.

95

అర్చకు లోకసంఘమ్మయి
అర్చింపఁగ వలయువాని నడుగన్వలెనా?
అర్చక సంఘమ్మను చోక
చర్చల నియమాళి సభల జరుపన్వలెనా?

96

జీతమడుగంగ సంఘమై సేరవలయుఁ
బ్రతిఘటింపఁగ సంఘమై ప్రబలవలయు
ధర్మమాడెడి తజ్ఞులఁ దఱిమివేయ
సంఘమై నిల్వవలె నేటి సమయమందు.

97

ఆరాధన కేమంత్రము
ధారాళముగాగ నెఱుఁగ స్తవముల నేర్వన్
పారాయణ మొనరింపఁగ
నౌరా! సంఘంపుఁబలుకె యనవసరమ్మా.

98

అష్టోత్తర మననేమో
అష్టాక్షరి మంత్రి మనఁగ నయ్యది యేమో
శిష్టాచార మ్మేమో
స్పష్టముగాఁ దెలిసి చేయ సంఘము వలదా?

99

కొబ్బరికాయను దెబ్బకు
గొబ్బునఁ బగులంగఁగొట్టి కుంకుమ మొసఁగన్
అబ్బెస మందుకె యర్చకు
సబ్బికి ఘనవిద్యయయ్యె సయ్యా వింటే.

100

నోరు విప్పిన మంత్రమే నుడువలేని
బాలిశులు పూజసేయుఁగాఁ బాలుపడిన
ఆగమమ్మెల్ల లోపమై ఆగమూచుఁ
బూజ లన్నియు వ్యర్థమై పోవవొక్కొ.

101

లోకము వెఱ్ఱిది, యర్చకుఁ
డే కట్టడి నుండఁదగునో! యెఱుఁగదు, తినగా
నాకునఁ బ్రసాద మొసఁగిన
వాకొను నతఁ డర్చకాళి వర్యుం డనుచున్.

102

దోసిట లభ్యమైన యొక దోసెకు పొంగలికై మదిన్ సువి
శ్వాసముఁ గల్గి యెన్ని యుపచారములం బొనరించుచుండినన్
నీ సరి యర్చకుం డొకఁడు నేలను లేడని యుబ్బఁబల్కు వా
రా? సరియైన యర్చకుఁ దిరమ్ముగ నిల్పెడువార లిత్తఱిన్.

ధర్మకర్తృత్వము

103

ధర్మకర్తల మనుకొన్న దాతలైన
దేవళమ్ముల దోసమ్ముఁ దెలిసికొనుచు
దిద్దితీర్పరు, పులిహోరఁ దృప్తినిడినఁ
గొంచుఁ బోవఁగ నెఱేఁగిన కుశలమతులె.

99

కొబ్బరికాయను దెబ్బకు
గొబ్బునఁ బగులంగఁగొట్టి కుంకుమ మొసఁగన్
అబ్బెస మందుటె యర్చకు
నబ్బికి ఘనవిద్యయయ్యె నయ్యా వింటే.

100

నోరు విప్పిన మంత్రమే నుడువలేని
బాలిశులు పూజసేయుఁగాఁ గాలుపడిన
ఆగమమ్మెల్ల లోపమై ఆగమాచుఁ
బూజ లన్నియు వ్యర్థమై పోవవొక్కొ.

101

లోకము వెట్టిది, యర్చకుఁ
డే కట్టడి నుండఁదగునో! యెఱుఁగదు, తినగా
నాకునఁ బరిసాద మొసఁగిన
వాకొను నతఁ డర్చకాళి నర్యుం డనుచున్.

102

దోసిట లభ్యమైన యొక దోసెకు పొంగలికై ముదిన్ సువి
శ్వాసముఁ గల్గి యెన్ని యుపచారములం బొనరించుచుండినన్
నీ సరి యర్చకుం డొకఁడు నేలను లేడని యుబ్బఁబల్కు వా
రా? సరియైన యర్చకుఁ దిరమ్ముగ నిల్పెడువార లిత్తఱిన్.

ధర్మకర్తృత్వము

103

ధర్మకర్తల మనుకొన్న దాతలైన
దేవళమ్ముల దోసమ్ముఁ దెలిసికొనుచు
దిద్దితీర్పరు, పులిహోరఁ దృప్తినిడినఁ
గొంచుఁ బోవఁగ నెఱేఁగిన కుశలమతులె.

104

దేవాదాయపుశాఖ పెత్తనము వర్తింపంగ మాదేమటం
చేవో, తప్పకొనంగఁ జెప్పదురు గాకింతైన దేవాలయ
శ్రీవృద్ధిన్ బరికించు పెత్తనము వర్జింపన్ మన మెప్పుడే
లా? వెంటంబడు ధర్మకర్తలను నుల్లాసమ్ము సల్లాపమున్.

105

సామర్థ్యమ్మది యున్నఁజేసి ఘనమా సత్ఖ్యాతి నార్జించుటల్
సేమమ్మె, అటుగానిచో పదము 'ఛీ-ఛీ'యంచు వర్జించి శ్రీ
రామా! కృష్ణ! యటంచు నిశ్చలమతిన్ బ్రార్థించు చెచ్చోటనో
గామాటమ్ముల వీడి యుంట సుఖమా కార్యమ్ముగాదా ప్రభూ!

106

మొగమోటమ్మున భీతి లోభములచే మోహింపఁగాఁ బడ్డ దు
ర్భగుఁ డేధర్మము నిల్పనోపు నిగమార్థమ్ముల్ ప్రశంసించు టె
ట్లగు? నన్యాయవిధిన్ ధనవ్యయముఁ జేయన్ వచ్చు లక్షాధికా
రిగఁ గన్పించెడుఁగాక పాపఘనుఁడౌ రిక్తుండె వాఁ డెప్పుడున్.

107

ఛేదనమ్మను నర్థమ్ముఁ జెప్పఁగలుగు
నట్టి కృతిధాతు నిష్పన్న మైన పదమె
ధర్మపదఘటితమ్ముకో? దైవ సత్రి
ధర్మకర్తల పదవికి దండ మిడుదు.

108

పరమ భాగవతార్చక ప్రతిభఁ దెలియఁ
బెట్టి పుట్టని వారి పాపిష్ఠ వృత్తి
జన్మ జన్మాంత రానేక శతముకైన
వేడుకకుగాని వద్దు భావింపవద్దు.

104

దేవాదాయపుశాఖ పెత్తనము వర్తింపంగ మాదేమటం
చేవో, తప్పుకొనంగఁ జెప్పుదురు గాకింతైన దేవాలయ
శ్రీవృద్ధిన్ బరికించు పెత్తనము వర్జింపన్ మన మ్మెప్పుడే
లా? వెంటంబడు ధర్మకర్తలను నుల్లాసమ్ము సల్లాపమున్.

105

సామర్థ్యమ్మది యున్నఁ జేసి ఘనమా సత్ఖ్యాతి నార్జించుటల్
సేమమ్మే, అటుగానిచో పదము 'ఛీఛీ' యంచు నర్జించి శ్రీ
రామా! కృష్ణ! యటంచు నిశ్చలమతిన్ బ్రార్థించు చెచ్చోటనో
గామాటమ్ముల వీడి యుంట సుఖమా కార్యమ్ముగాదా ప్రభూ!

106

మొగమోటమ్మున భీతి లోభములచే మోహింపఁగాఁ బడ్డ దు
ర్భగుఁ డేధర్మము నిల్పనోపు నిగమార్థమ్ముల్ ప్రశంసించు టె
ట్లగు? నన్యాయవిధిన్ ధనవ్యయముఁ జేయన్ వచ్చు లక్షాధికా
రిగఁ గన్పించెడుఁగాక పాపఘనుఁడౌ రిక్తుండె వాఁ డెప్పుడున్.

107

ఛేదనమ్మను నర్థమ్ముఁ జెప్పఁగలుగు
నట్టి కృతిధాతు నిష్పన్న మైన పదమె
ధర్మపదఘటితమ్మొకో? దైవ సత్త్రి
ధర్మకర్తల పదవికి దండ మిడుదు.

108

పరమ భాగవతార్చక ప్రతిభఁ దెలియఁ
బెట్టి పుట్టని వారి పాపిష్ఠ వృత్తి
జన్మ జన్మాంత రానేక శతముకైన
వేడుకకుగాని వద్దు భావింపవద్దు.

కార్యనిర్వాహము

109

పోనీ, దేవళ మేలుఁగాఁదగిన సంపూర్ణ స్వతంత్రుండుఁ దాఁ
గానీ, సన్నిధి సంప్రదాయముల నాకాంక్షించి రక్షింపఁగాఁ
బూనం డొక్క మహాధికారి నను వ్యామోహమ్ము గర్వమ్ముఁ జెం
పై నిల్వన్ మదిలో నికెట్లతఁడు సంభావించు దైవస్థితిన్.

110

తన జీతమ్ము, సుఖానుభూతి, సరదా, స్థైర్యమ్ముఁ జేకూర్చుకో
నని వేసారెడు వాఁడెటుల్ పరులలోనన్ సౌఖ్య శాంతి క్షమా
వినయమ్ముల్ గని పెట్టఁజాలు? సకలోర్వీచక్ర కల్యాణ భా
వనఁ జేయున్? హరిసేవలో మునుక సంప్రాప్తించునే వానికిన్.

111

కోవెలకుఁ జుట్టు గోడలు కూలిపోవ
సకల మలినమ్ము లాచోట సాగుచుండ
అర్చకుల కేని ధర్మకర్త్రాళి కేని
పాలకోద్యోగి కేనియుఁ బట్టదింత.

112

సంబంధమ్ములు గల్గువారలకె విశ్వాసమ్ము లేకుండినన్
సంబంధమ్మిసుమంత లేని జనమీ చర్చన్ బ్రవర్తింప ద
న్నం బాపమ్మయగున్ కలి ప్రభూత కుహనానందవ్రతుల్ నిల్వఁ జెం
తం బుణ్యాత్ముల మాట లెత్తి మది సంతాపింపఁగా నేమగున్?

113

హరికథఁ జెప్పువారి కడ నాది సగమ్మని కొంత సొమ్ముఁ ద
క్కరిగ లభించి సన్మతిగ గౌరవ మందెడి వృత్తి వేషముల్
పరువును గాల్చునే? నడత బాగుగలేని ధనార్జనమ్ముతో
జరుపుడుకంటె గంగఁ బడి చచ్చుట మేలుగదా తలంచినన్.

కార్యనిర్వాహము

109

పోనీ, దేవళ మేలఁగాఁదగిన సంపూర్ణ స్వతంత్రుండుఁ దాఁ
గానీ, సన్నిధి సంప్రదాయముల నాకాంక్షించి రక్షింపఁగాఁ
బూనం డొక్క మహాధికారి నను వ్యామోహమ్ము గర్వమ్ముఁ జెం
పై నిల్వన్ మదిలో నికెట్లతఁడు సంభావించు దైవస్థితిన్.

110

తనజీతమ్ము, సుఖానుభూతి, సరదా, స్థైర్యమ్ముఁ జేకూర్చుకో
నని వేసారెడు వాఁడెటుల్ పరులలోనన్ సౌఖ్య శాంతి క్షమా
వినయమ్ముల్ గనిపెట్టఁజాలు? సకలోర్వీచక్ర కల్యాణ భా
వనఁ జేయున్? హరిసేవలో మునుక సంప్రాప్తించునే వానికిన్.

111

కోవెలకుఁ జుట్టు గోడలు గూలిపోవ
సకల మలినమ్ము లాచోట సాగుచుండ
అర్చకుల కేని ధర్మకర్త్రాళి కేని
పాలకోద్యోగి కేనియుఁ బట్టదింత.

112

సంబంధమ్ములు గల్గువారలకె విశ్వాసమ్ము లేకుండినన్
సంబంధమ్మిసుమంత లేని జనమీ చర్చన్ బ్రవర్తింప ద
న్నం బాపమ్మయగున్ కలిప్రభూత కుహానానందవ్రతుల్ నిల్వఁ జెం
తం బుణ్యాత్ముల మాట లెత్తి మది సంతాపింపఁగా నేమగున్?

113

హరికథఁ జెప్పువారి కడ నాది సగమ్మని కొంత సొమ్ముఁ ద
క్కరిగ లభించి సన్మతిగ గౌరవ మందెడి వృత్తి వేషముల్
పరువును గాల్పనే? నడత బాగుగలేని ధనార్జనమ్ముతో
జరుపుడుకంటె గంగఁ బడి చచ్చుట మేలుగదా తలంచినన్.

114

అర్చకునిలోన భాగమ్ము, వంగడులను
భాగ మధ్యాపకునిలోన భాగ ముత్స
వముల భోగమ్ము లందొకవంతుఁ గోరు
లొల్లెగా దున్న కోవెలలోను భయమె.

115

ఆస్తికుఁడైనఁ బాపమని యార్తి వహించి దురుద్యమమ్ములన్
నేస్తముఁ జేయనోపఁ డిఁక నిష్ఠమెయిన్ గుడిపై స్వధర్మమే
ఆస్తిగ నెంచి యచ్యుత గుణానుభవమ్మున సౌఖ్యమందుఁ దా
నాస్తికుఁడైన దేవళమునన్ బని వీడియె పోవు టొప్పగున్.

వైపరీత్యము

116

కలుషపు రాజకీయముల గంతులు దేవుని యాలయమ్ముల
న్నిలుకడఁ జెందె నే డకట! నీమము న్యాయముఁ బట్టియుండువా
రలఁతిగ నుండిరేని బ్రతుకన్నది వారికి దుర్భరమ్ముగాఁ
దలఁగుటకంటె వేఱయిన దారి మఱొక్కటి యేది? చూడఁగన్.

117

అరయ సన్న్యాసిమఠమందు నయ్యవారి
బడులలో దేవళమ్ములఁ బరమ ధర్మ
సత్త్రశాలల నెందైన చచ్చురాజ
కీయ మంతయు నడుగిడ కీడుగాదె!

118

పరమ పవిత్రసీమలుగ భక్తి విరక్తి నిబద్ధ భావబం
ధురములుగాఁగ ముక్తి నిడు త్రోవలుగా నెగడొందు దైవమం
దిరముల ధర్మసత్త్రముల దివ్యమఠమ్ముల రాజకీయ చా
తురియె పచారు సేయుటన దొంగల చేతులఁ దాళమబ్బుటే.

119

అర్భకుని నుండి యూడ్చెడు నతని దాఁక
కార్యనిర్వాహకుని నుండి కంచె దనుక
ఆకసము నుండి మనమున్న యవనివఱకు
దొంగలే యైన నీదేమి దొఱతనమ్ము.

120

దొంగఱికమ్ము కర్జముగ దొడ్డతనమ్ముగ మార్పు నెందుచో
భంగము మాకుఁ గాదు, విను, బాగుగ వేద పురాణశాస్త్రవి
త్సంగముఁ గోరు నీకె, సుఖదాయకమౌ నిజధర్మ సంపరి
ష్వంగము కెట్టి చేటుఁ గొనవద్దు పరా కిక వద్దు పద్దులన్.

121

భారతావని దైవ విశ్వాసమునకుఁ
బెట్టినది పేరు, గాననే పెక్కుగుడులు
భక్తులకుఁ దానలములుగాఁ బరిఢవిల్లి
పల్లెపల్లెల వెలయు సౌభాగ్య మొదలె.

122

దేవళము లేని యూయూరఁ దినఁగరాదు;
ఒక్కనాడైన నచ్చోట నుండఁదగదు;
పస్తుగా నుండి గుడిగల పల్లె కేగి
తినుటె లెస్స యటందురు దివ్యమతులు.

123

ఏమి ప్రారబ్ధమోగాని యెఱుఁగరాదు
నేటి దేవాలయమ్ములు నీతి నియమ
ములకు వెలిగాఁగ నీసుకే మూలములయి
‘గుద్దులాటకు గుడు’ లన్న రూఢి నందె.

124

ధర్మరక్షణఁ జేసెడి ధర్మమూర్తు
లెన్నికకు రాక మూలల నిమిడి యుండ
జ్ఞాన లవ దుర్విదగ్ధుల సంబరములె
ప్రబలు నిక్కాల మేనాటివఱకొ? యేమొ?

125

అన్ని రంగస్థలమ్ముల నర్థమతులె
ధర్మ లవ మేని మనసులోఁ దలఁపనీక
యెఱ్ఱచీమల బారులై యేలుచుండ
నల్ప సంఖ్యాకులగు తజ్ఞు లలరు టెట్లు?

126

స్వామిపేరట ధర్మమ్ముఁ జాటుచేసి
సంఘ మనుపేర నిర్బంధ సఁరణిఁ బెట్టి
ప్రభుత పేరున నోరెత్తరాక నిలిపి
మాట సాగించువారలే మాన్యులైరి.

127

లంచమే లేని జీతము లబ్ధి కాదు;
బూటకము గాని మాటలు కూటి నిడవు;
డాంబికము లేని వేసము 'డబ్బు నొసఁగ
దన్న నిర్ణయ మీనాట నావరించె.

128

పూట కొక్కఁడు దేవుఁడై పూజ లంద
మనసు లేనట్టి మూఢులే మాన్యు లగుట
భగవ దవతారముల లెక్క ప్రబలిపోయి
దైవభక్తియు బేరమై తనరె నేడు.

129

సామీ! యొక విన్నపమిది;
నీమాటల కడ్డు వచ్చి నేరుతు ననుచున్
దామసమున మాటాడను;
నామాటలు సత్యమైన నమ్ముము మదిలో.

130

ఆస్తికుండ నేను, సంప్రదాయమ్ముపైని
భక్తి విశ్వాసములె నాకు బాట, గాని
నేటి విపరీత పరిణతి నీకు లీల
యైనఁ గావచ్చు నాకిది యనభిమతము.

దిద్దితీర్పుము

131

భక్తు లందఱు నట్టి వాచాటులని దూఱ
నీ కేమి మరియాద నిలచునయ్య;
కొండ కేగడివారు కొంపఁ దీసెద రన్న
నీ కేమి మరియాద నిలచునయ్య;
ఊరెల్లఁ దోచియే హుండి నుంచె నటన్న
నీ కేమి మరియాద నిలచునయ్య;
బాకీల నెగవేయ బైరాగి యగునన్న
నీ కేమి మరియాద నిలచునయ్య;
భక్త బృందమ్ము వారలు వంచకులన
నీకు మరియాద యేమైన నిలచునయ్య;
కటకటా! చెంతఁ జేరిన కపటమతుల
దిద్దితీర్పుము, లోకులు తిట్టకుండ.

129

స్వామీ! యొక విన్నపమిది;
నీమాటల కడ్డు వచ్చి నేరుతు ననుచున్
సాహసమున మాటాడను;
నామాటలు సత్యమైన నమ్ముము మదిలో.

130

ఆస్తికుండ నేను, సంప్రదాయమ్ముపైని
భక్తి విశ్వాసములె నాకు చాలు, గాని
నేటి విపరీత పరిణతి నీదు లీల
యైనఁ గావచ్చు నాకిది యనభిమతము.

దిద్దితీర్పుము

131

భక్తు లందఱు నట్టి వాచాటులని దూఱ
నీ కేమి మరియాద నిలుచునయ్య;
కొండ కేగెడివారు కొంపఁ దీసెద రన్న
నీ కేమి మరియాద నిలుచునయ్య;
ఊరెల్లఁ దోచియే హుండి నుంచె నటన్న
నీ కేమి మరియాద నిలుచునయ్య;
బాకీల నెగవేయ బైరాగి యగునన్న
నీ కేమి మరియాద నిలుచునయ్య;
భక్త బృందమ్ము వారలు వంచకులన
నీకు మరియాద యేమైన నిలుచునయ్య;
కటకటా! చెంతఁ జేరిన కపటమతుల
దిద్దితీర్పుము, లోకులు తిట్టకుండ.

132

తులసిమాలికఁ బట్టి స్తోత్రమ్ము లొనరింప
సంతోషమా నీకు చక్రినయ్య!
నొసటఁ బుండ్రముఁ బెట్టి నూఱుపద్దెములన్న
నుబలాటమా నీకు నుదధిశయన!
కంచుతాళముఁ గొట్టి కమ్మగాఁ బాడిన
నృత్యమాడుదువయ్య నీరజాక్ష!
కాళ్ల గజ్జెలు గట్టి ఘల్లు ఘల్లనిపింప
మాటాడఁ జూతువో మానిమాన్య!
ఆశ్రితుల కెల్ల సులభుఁడ వరసి చూడ
నెన్ని యుండిన నేమాయె నెఱిఁగి యెఱిఁగి
కుటిలమతులను దిద్దంగఁ గోరకున్న
శీలవంతులకైనను జేటు గాదె.

133

భాగ్యనగరము నుండి నీ పదము వఱకు
గగన యానమ్ముఁ జేయు సౌకర్య మొదవె;
నింక నినుఁగోరి వచ్చెద రిసుకవేయ
రాలకుండఁగ జనులు శీఘ్రమ్ము గాఁగ.

134

నిముసమేనియు విశ్రాంతి నెఱపకుండ
నిలచియుండియె చూడఁగ నేర్చినావు;
మాటలాడెడి తీఱిక మాకు లేదు
పలుకరింపఁగ తీఱిక పడదు నీకు.

135

వ్రేలడు లేదు వీఁడిటుల వేములతోఁ బరిహాస మాడఁగా
బోలునె? యంచు నెంచకుము, పొల్పుగ నీ మది నిర్మలించు స
చ్ఛీలముఁ గన్న మాన్యులకు సేమమొ గోరి నమస్కరించి, స
య్యా! లవమేని వారిఁ బరియాచక మాడఁగ లే దొకప్పుడున్.

136

ఒక సంఘమ్మని యొక్క వ్యక్తి యని యా యాచారముల్ జెప్పి తి
ట్టక దూషింపఁగ లేదు, మాన్యులకు సద్భావమ్మున వర్తించు వా
రికి సద్బుద్ధుల నేర్పి దిద్దునెడ వారే నీ సదాచార కీ
ర్తికి నాచార్యులునై మెలంగుదురు గాదే! నేటికాలమ్మునన్.

137

భారతదేశ గౌరవము భక్తులు యోగులు సత్యసంధులన్
వారలఁ బట్టి వచ్చినది; వారికి తావులు దైవసన్నిధుల్
వారె యసత్య తత్పరత వక్రగతిన్ బచరించిరేని మొ
వ్వారిఁక భారతావని శుభస్థితి నిల్పెడువారు? చెప్పుమా.

138

చనవునఁ దోచిన వానిని
మనమున బిడియమ్ముఁ ద్రోచి మాన్యుఁడవౌ నీ
ఘన పాదపంకజమ్ముల
మనసారఁ దలంచి చెప్ప మనసాయె హరీ!

139

ఏవియొ నాకుఁ దోచినవి యేర్పడ నీకడ విన్నవించి నీ
భావ మెఱుంగ నిల్చితిని, భావ్య మెఱుంగుచు నీ కుటుంబమే
యేవిధి నుండినన్ బరువొ, యెల్లరకున్ హితమౌనొ, చూచి స
ద్భావముఁ గూర్చి దిద్దుకొను భారము నీదెగదా శ్రియఃపతీ!

135

ప్రేలకు లేదు వీఁడిటుల వేములతోఁ బరిహాస మాడఁగాఁ
జాలునె? యంచు నెంచకుము, పొల్పుగ నిన్ మది విశ్వసించు స
చ్ఛీలముఁ గన్న మాన్యులకు సేమమె గోరి నమస్కరింతు, న
య్యా! లవమేని వారిఁ బరియాచక మాడఁగ లే దొకప్పుడున్.

136

ఒక సంఘమ్మని యొక్క వ్యక్తి యని యీ యూరంచుఁ బేరెత్తి గి
ట్టక దూషింపఁగ లేదు, మాన్యులకు నడ్డమ్మౌచు వర్తించు వా
రికి సద్బుద్ధుల నేర్పి దిద్దు నెడ వారే నీ సదాచార రీ
తికి నాచార్యులునై మెలంగుదురు గాదే! నేటికాలమ్మునన్.

137

భారతదేశ గౌరవము భక్తులు యోగులు సత్యసంధులన్
వారలఁ బట్టి వచ్చినది; వారికి తావులు దైవసన్నిధుల్
వారె యసత్యతత్పరత వక్రగతిన్ బచరించిరేని యె
వ్వారిఁక భారతావని శుభస్థితి నిల్పెదువారు? సెప్పుమా.

138

చనవునఁ దోఁచిన వానిని
మనమున బిడియమ్ముఁ ద్రోచి మాన్యుఁడవౌ నీ
ఘన పాదపంకజమ్ముల
మనసారఁ దలంచి చెప్ప మనసాయె హరీ!

139

ఏవియొ నాకుఁ దోఁచినవి యెప్పుడు నీకడ విన్నవించి నీ
భావ మెఱుంగ నిల్చితిని, భావ్య మెఱుంగుచు నీ కుటుంబమే
యేవిధి నుండినన్ బరువౌ, యెల్లరకున్ హితమౌనొ, చూచి స
ద్భావముఁ గూర్చి దిద్దుకొను భారము నీదెగదా శ్రియఃపతీ!

140

శ్రీమన్నారాయణ యతి
భూమీశుని పున్నె మనుచు ప్రొద్దున క్రతుగో
ష్ఠీ మర్యాదయుఁ బ్రతిదిన
మీమాడ్కిని దర్శనమ్ము నెటులో దొఱకెన్.

141

పరమ భాగవతానేక భరిత గోష్ఠిఁ
గంటి నిచ్చోట కన్నుల కఱవు దీఱ,
రంగనాథునిఁ దలపించు రమ్యగమన
రీతి మునిమాపు వేళఁ దరింపఁ జేసె.

142

ఇట్టి క్రతుశత మధికమై యొసఁగు గాక
ధర్మబుద్ధియు సద్వృత్తిఁ దనరుఁగాక
త్వత్పదాంభోజ భక్తి తాత్పర్యబలము
సర్వశుభములఁ గూర్చుత జగతికెపుడు.

143

బాలధన్వి కులోద్భవ ప్రథితుఁడైన
దాసుఁడను, భావపట్టణ స్థలనివాసి
నైన తిరువేంకటాహ్వాయు, మాదిఁగల్లు
నట్టి రామానుజార్యుండ నయ్యా, సెలవు.

ముద్రణ సహాయకులు

శ్రీ కె. నాగేశ్వరరావు	రు 5/-
,, ఏ. వి. యల్. నారాయణ	,,
,, యస్. వి. నరసింహారావు	,,
,, యస్. కోటిలింగం	,,
,, టి. వి. కోటేశ్వరరావు	,,
,, ఆర్. వెంకటేశ్వర్లు	,,
,, యస్. శ్రీనివాసరావు	,,
,, డి. శ్రీరామమూర్తి	,,
,, వి. యస్. టి. శాయి	,,
,, ఆర్. వి. బి. కృష్ణ	,,
,, కె. బి. జి. కృష్ణ	,,
,, పి. వి. సుబ్రహ్మణ్యం	,,
,, యం. కామేశ్వరరావు	,,
,, సి. మల్లికార్జునరావు	,,
,, యం. యం. కృష్ణమూర్తి	,,
,, యస్. కృష్ణమోహన్	,,
,, యం. యల్. వి. ప్రసాద్	,,
,, యం. వి. అప్పయ్యశర్మ	,,
,, జె. వెంకటేశ్వర్లు	,,
,, డా॥ యం. వి. రమణ	,,
,, పి. రవికుమార్	,,
,, యన్. సీతారామయ్య	,,
,, డి. బాబూరావు	,,
,, కె. వి. సత్యనారాయణాచార్యులు	,,
,, ఏ. వెంకట్రావు	,,

—0—

శ్రీ బి. నారాయణభట్టు	రు. 5 00
,, ఏ. కృష్ణమూర్తి	5.00
,, చంద్రమౌళి నరసింహారావు	5.00
,, ఏ. రాధాకృష్ణమూర్తి	5.00
లీలాస్టూడియో	5.00

శ్రీ	వి. నారాయణప్ప	రు. 5-00
,,	వి. కృష్ణమూర్తి	5-00
,,	చంద్రమౌళి నరసింహారావు	5-00
,,	వి. రామకృష్ణమూర్తి	5-00
	[illegible]	5-00

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
1	6	స్త్రోత	స్తోత్ర
8	16	చాంక	చాక
9	11	శాస్త్రభి	శాస్త్రార్థాభి
11	11	సేత	జేత
17	4	హాహా	హాహాహా
17	4	కూలి	కూటి
21	9	సౌభ్రా	సుభ్రా
22	19	సామి	స్వామి
23	8	డింకన్ బా	డీపా
28	13	మన్నది	మ్మన్నది
34	12	మొదలై	మొదటై
ఒకమనవి	14	సాసన	శాసన
కృతజ్ఞత	2	నాణ్యా	నాణె

లీలావాహిని వెల : 1-50



ప్రాప్తిస్థానము :

బాలధన్వి నిలయ ప్రచురణ

కె. యస్. రామానుజాచార్యులు

రంగారావుతోట

బాపట్ల, గుంటూరుజిల్లా

లీలావాహిని   వెల : 1-50



ప్రాప్తిస్థానము :

బాలధన్వి నిలయ ప్రచురణ

కె. యస్. రామానుజాచార్యులు

రంగారావుతోట

బాపట్ల, గుంటూరుజిల్లా